https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 185 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 15
ఆంధ్రప్రదేశ్ | Published from Andhra Pradesh & Telangana | గురువారం, మార్చి 12, 2026

## హార్ముజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్, పలు నౌకలు ధ్వంసం



02



# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు

ఉగాదికి 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు

రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు

సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి

కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, మార్చి11(ప్రజా ప్రతిభ):** సంక్షమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు-ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు మిగతా 2లో..

## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని

గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం

అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి

రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు

విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని

కేరళం పర్యటనలో మోదీ గాటు విమర్శలు



**తిరువనంతపురం, మార్చి11(ప్రజా ప్రతిభ):** ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ మిగతా 2లో..

## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్

రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం

సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్



**వాషింగ్టన్, మార్చి11(ప్రజా ప్రతిభ):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందంగా మిగతా 2లో..

## ఆంధ్రాను అప్పలకుప్ప చేసారు

ఆదాయం తగ్గింది...అప్పులు పెరిగాయి

పెట్టుబడుల పేరుతో మభ్య పెడుతున్నారు

అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పిన కాగ్

మీడియా సమావేశంలో జగన్ విమర్శలు



**అమరావతి, మార్చి11(ప్రజా ప్రతిభ):** చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ఆదాయం తగ్గింది.. అప్పులు పెరిగాయన్నారు. తాను మిగతా 2లో..

## దోచుకో.. పంచుకో.. తినుకో..

నినాదం వైసీపీ పేటెంట్

మాజీ మంత్రి దేవినేని ఉమా ఎద్దేవా



**అమరావతి, మార్చి11(ప్రజా ప్రతిభ):** వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నిప్పులు చెరిగారు. బుధవారం రాజధాని అమరావతిలో దేవినేని ఉమా మాట్లాడుతూ.. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఆ నినాదం వైసీపీ పేటెంట్ హక్కు అని స్పష్టం చేశారు. ఐదేళ్ళు ఆర్థిక విధ్వంసానికి పాల్పడి ఇప్పుడు కాగ్ నివేదకను వక్రీకరించి ప్రజలను మభ్యపెట్టే పనులు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ మిగతా 2లో..

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసంపై చర్చ

విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్


స్పీకర్‌ను అవమానించినా భరించారన్న రవిశంకర్ ప్రసాద్



**న్యూఢిల్లీ, మార్చి11(ప్రజా ప్రతిభ):** పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత మాట్లాడకుండా స్పీకర్ ఓం బిర్లా అనేక సార్లు అడ్డుకున్నారని కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ చర్చ ప్రజాస్వామ్యం అన్నారు. పదే పదే స్పీకర్ ఓం బిర్లా తనను మాట్లాడకుండా అడ్డుకున్నారని.. లోక్‌సభ అనేది దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడిని మిగతా 2లో..

## 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టీటీడీ



**తిరుమల, మార్చి11(ప్రజా ప్రతిభ):** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది ఉత్సవాలకు ముందు మంగళవారం కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం మిగతా 2లో..



## డ్వాక్రా ఉత్పత్తులకు ప్రమోషన్

కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచన

**అమరావతి, మార్చి11(ప్రజా ప్రతిభ):** డ్వాక్రా ఉత్పత్తులను ప్రమోట్ చేయాలని కలెక్టర్లను ఎపి సిఎం చంద్రబాబు ఆదేశించారు. బుధవారం కలెక్టర్లతో నిర్వహించిన భేటీలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్' అంశంపై మిగతా 2లో..

## వివేకా హత్య కేసులో సుప్రీం విచారణ

అవినాశ్ బెయిల్ రద్దు పిటిషన్లు తిరస్కరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, మార్చి11(ప్రజా ప్రతిభ):** మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో మూడో సప్లిమెంటరీ ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు కోర్టుకు సీబీఐ తెలిపింది. తమ దర్యాప్తు పూర్తి చేసినట్లు సీబీఐ తరఫు న్యాయవాది చెప్పారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సునీత తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. దీంతో ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టును ఆశ్రయించ వచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం పేర్కొంది. ట్రయల్ కోర్టులో మిగతా 2లో..

## అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం

సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

అగ్నిప్రమాదంపై విచారణ

ఆదేశించిన హోంమంత్రి అనిత

**అమరావతి, మార్చి11(ప్రజా ప్రతిభ):** రాజధాని ప్రాంతంలో అగ్నిప్రమాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుతయ్యాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా చర్యలు చేపట్టారు, ÷ర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు మిగతా 2లో..



# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి




(మొదటిపేజీ తరువాయి)
చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు.

ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్దామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగ దారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వరా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రప్రెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంటప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమర్థ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మె÷-జ్గ÷న్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని సీఎం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్‌ను ముందుకు తీసుకువచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ.14 వేల కోట్ల విద్యుత్ సబ్సిడీలు భారం తగ్గుతుందన్నారు. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని... 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్ట్‌ను 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. పిటిషన్ కల్చర్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలని... అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని తెలిపారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, మంత్రులు పాల్గొన్నారు.

## 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

(మొదటిపేజీ తరువాయి)
ఆపవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరని టిటిడి తెలిపింది.

## దోచుకో.. పంచుకో.. తినుకో..

(మొదటిపేజీ తరువాయి)
శ్రీరంగ నీతులు చెప్పి.. ఢిల్లీలో తెల్లజెండా ఎత్తుతున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంతో పోల్చితే దాదాపు 45 శాతం వరకు సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం అదనంగా ఖర్చు చేస్తుందని వివరించారు. అభివృద్ధి - సంక్షేమంతో రాష్ట్రంలో కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్.. బు÷-లలెట్ వేగంతో నడుస్తుందని పేర్కొన్నారు. పరదాలు కట్టుకొని పరిపాలన చేయడం చేతగాక 11 సీట్లకు పరిమితమయ్యారంటూ వైసీపీ నేతలను ఎద్దేవా చేశారు. అన్న క్యాంటీన్, తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ పథకాలతో కూటమి ప్రభుత్వం అగ్రస్థానం కల్పించిందని పేర్కొన్నారు. రూ. లక్షల కోట్లు అప్పులు చేసి, రూ. వేల కోట్ల పెండింగ్ బిల్లులు వదిలి నేడు రాష్ట్ర ఖజానా, మినిమమ్ బ్యాలెన్స్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్ చూసి ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వస్తున్నాయని సీనియర్ నేత దేవినేని ఉమా చెప్పారు.

## వివేకా హత్య కేసులో సుప్రీం విచారణ

(మొదటిపేజీ తరువాయి)
సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు వెలువరించాలని ఆదేశించింది. కడప వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. మూడో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసినట్లు న్యాయస్థానానికి సీబీఐ అధికారులు తెలిపారు. తమ దర్యాప్తు పూర్తి చేసినట్లు సీబీఐ తరపు న్యాయవాది వెల్లడించారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సుప్రీంకోర్టుకు సునీత తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని విషయాలు, ఆధారాల కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టులో సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు వెలువరించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఛార్జిషీట్ దాఖలు పూర్తి అయినందున నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ జరపాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. నిందితుల బెయిల్ రద్దు చేయాలని దర్యాప్తు సంస్థ, సునీత దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఈ కేసులో ట్రయల్ త్వరగా పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది.

## డ్వాక్రా ఉత్పత్తులకు ప్రమోషన్

(మొదటిపేజీ తరువాయి)
ముఖ్యమంత్రి మాట్లాడుతూ డ్వాక్రా ఉత్పత్తులను 'స్వయం' బ్రాండ్ పేరుతో ప్రమోట్ చేస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అమూల్ తరహాలో స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ చేయాలని చెప్పారు. డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు స్వయం పేరిట బ్రాండింగ్.. లోగో ఏర్పాటు చేశామన్నారు. మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ తరహాలో బ్రాండింగ్‌కు కృషి చేయాలని కోరారు. అమూల్ తరహాలోనే సహకార విధానంలో మార్కెటింగ్ జరగాలన్నారు. డ్వాక్రా మహిళలు రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారని, వారికి రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయి అని చంద్రబాబు తెలిపారు.

## ఆంధ్రాను అప్పులకుప్ప చేసారు

(మొదటిపేజీ తరువాయి)
చెప్పిన విషయాలనే కాగ్ రిపోర్టు చెప్పింది అని అన్నారు. 2023-2024లో ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2,36,486 కోట్లు అని తెలిపారు. 2023-2024లో రాబడులు రూ.1,70,767 కోట్లు, చంద్రబాబు వచ్చాక తొలి ఏడాది ఖర్చు రూ.2,49,906 కోట్లు అని, రాబడులు రూ.1,68,024 కోట్లు మాత్రమేనన్నారు. వైసిపి మీద తప్పుడు ప్రచారాలు చేస్తూ మరోవైపు ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్నారని, చేస్తున్న అప్పుల్ని బయటకు రానీయకుండా దాచేసే ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పారు. 2024-25లో చేసిన బడ్జెట్ అప్పులు రూ.60,485 కోట్లని వీళ్ల ప్రభుత్వం చెబుతోందని, కాని కాగ్ మాత్రం ఆ ఏడాదిలో చేసిన అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పింది అని వైఎస్.జగన్ అన్నారు. చంద్రబాబు హయాంలో రెవిన్యూ లోటు రూ.60,285కోట్లు అని అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గింది, ఖర్చులు పెరిగాయని విమర్శించారు. సిఎం చంద్రబాబు వచ్చాక రెవిన్యూ లోటు 56 శాతం పెరిగిందన్నారు. రాబడులు తగ్గాయని, ద్రవ్య లోటు 30 శాతం పెరిగిందని తెలిపారు. కోవిడ్ ఉన్నా.. ఆదాయాలు



తగ్గినా తాము హామీలు నెరవేర్చామని కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులు అమాంతం పెంచారని ధ్వజమెత్తారు. నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత వరకు అప్పు తీసుకోవచ్చో కేంద్ర ప్రభుత్వం విధించే ఆ పరిమితి నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందని చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోచిపెట్టడమే సరిపోతుందని ఎద్దేవా చేశారు. మట్టిని, ఇసుక, భూములు, లిక్కర్ దేన్నీ వదలడం లేదు అని ఆరోపించారు. అన్నింట్లో దోపిడీయేనన్నారు. ప్రభుత్వానికి ఆదాయానికి ఎలా వస్తుంది, ప్రజలకు సంక్షేమం ఎలా అందుతుంది, వీళ్ల దోపిడికి వైజాగ్‌లో జరిగిన భూదోపిడీయే నిదర్శనం అని అన్నారు. ఓవైపు తమపై తప్పుడు ప్రచారాలు చేస్తారని మండిపడ్డారు. అప్పులు చేస్తారు ? ఆ అప్పులు బయట పడకుండా దాచేసే ప్రయత్నం చేస్తారు అని నిప్పులుచెరిగారు. కాగ్ రిపోర్టులో అప్పులు రూ.81,082.51 కోట్లు, కానీ అసెంబ్లీలో రూ.60,485.40 కోట్లు ఉందన్నారు. సుమారు రూ.20 వేల కోట్లు వ్యత్యాసం ఉంది అని అన్నారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాలతో ప్రజలు ఒరిగింది సున్నా అని విమర్శించారు. 2024-25లోనే పరిమితికి మించి రూ.17,953 కోట్లు అధికంగా అప్పులు తీసుకువచ్చారని? ఇక 2025-26 ఏడాదిలో పరిస్థితి ఇంతకన్నా కూడా ఘోరంగా ఉంది అని చెప్పారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు తెచ్చిన మొత్తం అప్పులు రూ.3.2 లక్షల కోట్లు అని అన్నారు. తమ హయాంలో చేసిన అప్పుల్లో 96 శాతం అప్పులు ఈ రెండేళ్లలోనే చేశారు అని తెలిపారు. తమ ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు కేవలం రూ.3.31 లక్షల కోట్లు మాత్రమేనన్నారు. ఎవరు జాగ్రత్తగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించారు, ఎవరు ఆర్థిక వ్యవస్థను డ్యామేజ్ చేశారన్నది కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు.

## అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)
చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాల వల్లా అగ్నిప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా పోలీసులు నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంటలను పూర్తిగా



అదుపులోకి తీసుకువచ్చే వరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడే మోహరించి చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో వెలగపూడి ప్రాంతంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది.

**అగ్నిప్రమాదంపై విచారణ ఆదేశించిన హోంమంత్రి అనిత**

అమరావతిలోని వెలగపూడి అగ్నిప్రమాదం ఘటనపై హోంమంత్రి అనిత విచారణకు ఆదేశించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా కుట్ర కోణం దాగి ఉందా? అనే అంశాలపై విచారణ చేపట్టాలన్నారు. ఘటనాస్థలంలో సమీప పొలం నుంచి మంట వచ్చిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు చెప్పారు. పొలంలో గడ్డి పేర్చి నిప్పుపెట్టిన ఆనవాళ్లను చూపించారు. అమరావతిలో వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన మంటలు చెలరేగి ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు దగ్ధమయ్యాయి. భారీగా మంటలు ఎగసిపడటంతో పరిసరాల్లో దట్టంగా పొగ అలముకొంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేశారు. అయితే ఘటనపై అనుమానాలు రావడంతో విచారణకు ఆదేశించారు.

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసంపై చర్చ

(మొదటిపేజీ తరువాయి)
మాట్లాడటానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ అనగానే? బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కలుగజేసుకుని.. ఎప్పుడూ? ఎప్పుడూ? ఎప్పుడూ అని అడిగారు. ప్రధాని మోడీ, స్పీకర్ కుర్చీని విపక్ష సభ్యులు చాలాసార్లు చుట్టుముట్టారని, కాగితాలు విసిరారని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కానీ స్పీకర్ ఎప్పుడూ నవ్వుతూనే ఉన్నారని పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలనే తీర్మానంపై లోక్‌సభలో చర్చ సాగుతోంది. రవిశంకర్ ప్రసాద్ బుధవారం చర్చను ప్రారంభించారు. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల్లో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చకు రావడం ఇది రెండోసారి మాత్రమే అని అన్నారు. 'స్పీకర్ వైఖరి, అవిశ్వాసాన్ని సాధనంగా ఉపయోగించకూడదు. డాక్టర్



అంబేద్కర్‌ను ఉటంకిస్తూ స్పీకర్‌కు గౌరవం ఉందని.. సభకు జవాబుదారీగా ఉంటారు. ఈ సభ అనేక ఒడిదుడుకులను చూసింది. ప్రతిసారీ పార్లమెంటు కొత్త ఎత్తులకు చేరుకుంది. ఈ సభలోనే 11 మంది ఎంపీలు బహిష్కరించబడ్డారు. అత్యవసర పరిస్థితి విధించబడిన బాధాకరమైన క్షణం కూడా ఉంది. ఈ సభ తన ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని ఆరు సంవత్సరాలకు పొడిగించింది. నిన్న అక్కడి నుంచే హక్కుల గురించి చాలా చర్చ జరిగింది. వాజ్‌పేయి, అద్వానీ, మధు దండవతే లేదా చంద్రశేఖర్ అందరూ జైలులో ఉన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను వ్యతిరేకించి వాటిని అధిగమించిన ధైర్యవంతుడైన న్యాయమూర్తి హెచ్ ఆర్ ఖన్నా ఉన్నాడని వారు చాలా బాధపడ్డారు. జయప్రకాష్ నారాయణ్ మూత్రపిండాల వైఫల్యంతో ముంబైలోని జాస్లోక్ ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు సూర్యరశ్మి చేయాలని సూచించారు. దీని కోసం ఆయన హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాతే ఆయనను గంటసేపు ఎండలో కూర్చోవడానికి అనుమతించారని రవిశంకర్ ప్రసాద్ గుర్తుచేశారు.

## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా



(మొదటిపేజీ తరువాయి)
రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోడీ అన్నారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

## హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

**ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్,పలు నౌకలు ధ్వంసం**



**టెహ్రాన్, మార్చి11(ప్రజా ప్రతిభ):** చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది.

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంసమయ్యాయి. తాము చేపట్టిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్రమంలనే దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది.ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేసేందుకు భారత్‌కు ఇచ్చిన అనుమతి వల్ల పుతిన్ సర్కార్‌కు పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం ప్రకటించింది.

## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

(మొదటిపేజీ తరువాయి)
పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్-అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# స్వర్ణ గ్రామ సిబ్బందికి సామర్థ్యాభివృద్ధి శిక్షణ




**పోలవరం జిల్లా బ్యూరో :మార్చి 11(ప్రజా ప్రతిభ )**

పోలవరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని పీఎంయూ ఆధ్వర్యంలో మారేడుమిల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం స్వర్ణ గ్రామ-- స్వర్ణ వార్డు సిబ్బందికి ఒకరోజు సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు ప్రభుత్వ పథకాల అమలు, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించారు.ప్రజలకు కీలకమైన ఎల్.ఆర్.బీడీలు రైస్ కార్డులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ, ప్రాసెస్ విధానం, ఆమోదం--తిరస్కరణకు గల కారణాలపై ఎం. సంధ్య, ఏపీఐఓ వివరించారు. అలాగే 'తల్లికి వందనం' పథకం ఉద్దేశ్యం, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానం, లబ్ధిదారుల ఎంపికపై పీ. చంద్రకళ, ఏపీఐఓ సిబ్బందికి అవగాహన కల్పించారు.ఆధార్ కార్డు నమోదు, డెమోగ్రాఫిక్, బయోమెట్రిక్ అప్డేట్ల విధానం, సాధారణంగా ఎదురయ్యే సమస్యలు మరియు పరిష్కార మార్గాలపై ఆర్. మోహన్‌రావు, ఏపీఐఓ ప్రాయోగికంగా శిక్షణ అందించారు. ఈ శిక్షణ ద్వారా సిబ్బందికి ప్రభుత్వ పథకాల అమలుపై మరింత స్పష్టత ఏర్పడి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంలో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో ఎం. రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కే. సత్యనారాయణ, సీహెచ్ నాగేంద్ర, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో హెచ్‌పీవీ

# టీకా కార్యక్రమం ప్రారంభం

- గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం
- జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభం
- మహిళలు, విద్యార్థినులు టీకాలు వేయించుకోవాలని సూచన



**జీలుగుమిల్లి, మార్చి 11 (ప్రజా ప్రతిభ):**

మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ క్యాన్సర్‌ను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. బుధవారం జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని టీకా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన మహిళలు, విద్యార్థినులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది మొదటి విడతలో మహిళలు మరియు విద్యార్థినులకు హెచ్‌పీవీ టీకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తున్న ప్రమాదకర వ్యాధులలో ఒకటని పేర్కొన్నారు. అయితే సరైన అవగాహన, ముందస్తు పరీక్షలు మరియు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ద్వారా ఈ వ్యాధిని చాలా వరకు నివారించవచ్చని వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు కూడా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రభుత్వం అందిస్తున్న ఈ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, సమాజ అభివృద్ధికి మహిళల ఆరోగ్యం కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సురేష్, ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, ఎంపీడీవో వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, కూటమి నాయకులు కోల మధు, చిర్రి శ్రీనివాస్, తమ్మన సాంబశివరావు, నాలి శ్రీనివాస్, గూడెల్లి లక్ష్మీనారాయణ, బండారు అనిల్, కక్కిరాల మురళి, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన

# వారిపై తగిన చర్యలు తీసుకోవాలి



**అనంతగిరి,మర్చి 11 (ప్రజాప్రతిభ ):**

అనంతగిరి మండలం, పెదకోట పంచాయతీలో తాడి చెట్లు కటింగ్ చేయడానికి వచ్చిన దేవరపల్లి మండలం ముసిడిపల్లి గ్రామానికి సంబంధించిన బొడ్డు సత్యనారాయణమూర్తి అనే ఆసామి నాగయ్య పేట కి చెందిన కృష్ణ అనే కలప వ్యాపారస్తు చెట్లు కటింగ్ చేసే 25000 రూపాయలు విలువ చేసే మిషన్ దొంగ చేసి ఎవరికీ కనిపించకుండా, పరారయ్యాడు. ఇతని కోసం వివరాలు అడిగి తెలుసుకోగా నారాయణ మూర్తి గతంలో ఎన్నో ఇటువంటి దొంగతనాలుకు ఇతనికి పెట్టింది పేరు. మూడు సంవత్సరాల క్రితం తన సొంత భార్యను కూడా హతమార్చి జైలుకు వెళ్లి వచ్చాడని కోటపాడు కలప మిల్లు యజమాని సత్యనారాయణ దగ్గర 20,000 రూపాయలు, గాజువాక నరసింహమూర్తి కల్ప వ్యాపారస్తులు దగ్గర25,000 రూపాయలు ఇలా ఎంతో మందిని మోసం చేసి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి పరారవుతాడని వాపోయారు. పరారైన మరుక్షణమే అతని ఫోన్ సిమ్ కార్డు మార్చేస్తుంటాడని, నష్టపోయిన యజమానులు చెబుతున్నారు. అతనికి ఎన్నోసార్లు చెట్టుకు కట్టేసి కొట్టిన సరే మారట్లేదు అన్నారు.

# గుర్తేడు నూతన మండలంలో ప్రత్యేక గ్రీవెన్స్





**రంపచోడవరం డివిజన్ ప్రజా ప్రతిభ మార్చి 11**

పోలవరం జిల్లా గుర్తేడు మండలం ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల అభ్యర్థన ప్రకారం గౌరవ జిల్లా కలెక్టర్ఆదేశాల మేరకు గుర్తేడు పంచాయతీ లో గ్రీవెన్స్ నిర్వహించారు ఇంతక ముందు గ్రీవెన్స్ కి వెళ్ళాలి అంటే రంపచోడవరం వెళ్ళవలసి వచ్చేది రంపచోడవరం వెళ్ళాలి అంటే 83 కిలోమీటర్లు వెళ్ళాలి ఈ దూర బారాలను కలెక్టర్ దగ్గరుండి చూసి బాధ అర్ధం చేసుకొని కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ఈ గ్రీవేన్స్ అన్ని రకాల సమస్యలపైతీసుకోబడ్డాయి. ఈ గ్రీవెన్స్ లో అన్ని రకాల సమస్యల కోసం మొత్తం 13 దరఖాస్తులు తీసుకున్నారు. రోడ్డు గురించి -4, హౌసింగ్ -2,ఇరిగేషన్ -2, పెన్షన్ -1,ఆశ పోస్ట్ -1, టీచర్ -1,రెవిన్యూ -2, పి. జి ఆర్. ఎస్ ఆఫీసర్ వై రామవరం,గుర్తేడు మండల అభివృద్ధి అధికారి కోసు బాపన్న దొర దరఖాస్తులు తీసుకున్నారు ఈ కార్యక్రమం లో ఎం. జి ఎన్ ఆర్ ఈ జి యస్ ఎ. పి ఓ స్వామి, గుర్తేడు సర్పంచ్ గొర్లే దుష్యంతుడు, ఎ బి ఎఫ్ లవన్ రెడ్డి, సర్వేయర్స్, వెలుగు సీసీ లు, పంచాయితీ అభివృద్ధి అధికారులు ఎం. జి ఎన్ ఆర్ ఈ జి యస్ టి ఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే గిరిజనుల అభివృద్ధి

- బోదులూరు ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ





**పోలవరం జిల్లా బ్యూరో :మార్చి 11(ప్రజా ప్రతిభ )**

గిరిజనులు అభివృద్ధి సాధించాలంటే విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మారేడుమిల్లి మండలం బోదులూరు ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు.తుష్టి వారి ట్రస్ట్ చైర్మన్, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం చిన్న వీరభద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 10వ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను బంగారు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. గిరిజనులు వెనుకబడటానికి ప్రధాన కారణం విద్య లోపమేనని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.అనంతరం హాస్టల్‌లో భోజనం, వసతి, చదువు వంటి అంశాలపై విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు లేదా ఆదివాసి సంక్షేమ పరిషత్ ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. అలాగే ఐటిడిఎ అధికారులు ప్రతి నెల కనీసం ఒక రోజు హాస్టళ్లను సందర్శించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణకుమారి, సిబ్బంది విశ్వేశ్వరావు, ఈశ్వరి, ఆదినారాయణరెడ్డి, జ్యోతి, లక్ష్మణరావు, అప్పారావు, నాగమణి, గురుమూర్తి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పి4 టీంతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బాలరాజు

- నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు వేగంగా చేరేలా చర్యలు
- "స్వర్ణ పోలవరం" బులిటెన్ ఆవిష్కరణ

**జీలుగుమిల్లి, మార్చి 11 (ప్రజా ప్రతిభ):**

పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టే దిశగా పి4 టీంతో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు పారదర్శకంగా, వేగంగా చేరేలా అధికారులు మరియు టీం సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రజల ఫిర్యాదుల పరిష్కారం, పి4 కార్యక్రమాల అమలు తీరు, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే పి4 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించనున్న తొలి సభ ఏర్పాట్లు మరియు రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గ ర్యాంకింగ్ మెరుగుపర్చడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ప్రతి కార్యక్రమం సమయానికి పూర్తి కావాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో పి4 టీం సభ్యులు చురుకుగా పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే ఉద్దేశంతో రూపొందించిన "స్వర్ణ పోలవరం" బులిటెన్‌ను ఎమ్మెల్యే



చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్ జె. జగదీశ్వరరావు, విజన్ టీం సభ్యులు జి. దుర్గాప్రసాద్, సాయి రాజేంద్ర, శరత్ సాయి పాల్గొన్నారు.

# లైన్‌మ్యాన్ దివస్ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి సన్మానం

- ఉత్తమ సేవా పురస్కార గ్రహీతలకు ఘన సత్కారం
- విద్యుత్ సరఫరా కోసం కృషి చేసిన లైన్‌మన్‌లకు అభినందనలు
- జీలుగుమిల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో కార్యక్రమం

**జీలుగుమిల్లి, మార్చి 11 (ప్రజా ప్రతిభ):**

లైన్‌మ్యాన్ దివస్ సందర్భంగా విద్యుత్ శాఖలో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సిబ్బందిని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (రి.నెం.1104) జంగారెడ్డిగూడెం డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం జీలుగుమిల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యుత్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.కుక్కునూరు, వేలేరుపాడు సెక్షన్లలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేసిన లైన్‌మన్ తగరం వెంకటరత్నం, జూనియర్ లైన్‌మన్లు కె. సంకురు, కె. అనురామ్, కె. ముఖేష్, కె. రామచంద్రరావులను శాలువాలు కప్పి సన్మానించారు. డివిజన్ అధ్యక్షుడు మడకం రాంబాబు, కార్యదర్శి సిహెచ్ రాజు, సహాయ కార్యదర్శి వై.వి. భాస్కర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు వి. జగన్ మోహన్ రావు ఈ సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే సమయంలో విద్యుత్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతాల్లో మొబైల్ అప్లికేషన్ ద్వారా లైన్ క్లియర్ తీసుకోవాల్సి రావడం వల్ల విధుల్లో ఆలస్యం జరుగుతోందని తెలిపారు.



ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో జీలుగుమిల్లి సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించేందుకు సిబ్బంది చేస్తున్న కృషిని నాయకులు అభినందించారు.

## జనసేన కార్యకర్త కుటుంబాన్ని

# పరామర్శించిన ఎమ్మెల్యే బాలరాజు

- అంకన్నగూడెం గ్రామానికి చెందిన కార్యకర్త పైదా గోపాలకృష్ణ అకాల మరణం
- కుటుంబ సభ్యులను పరామర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా





**జీలుగుమిల్లి , మార్చి 11 (ప్రజా ప్రతిభ) :**

జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త పైదా గోపాలకృష్ణ అకాల మరణం చెందడం పట్ల పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేయడానికి ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని గోపాలకృష్ణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి దుఃఖంలో భాగస్వామ్యం అయ్యారు. గోపాలకృష్ణ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మంచి కార్యకర్త అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తాను మరియు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షుడు సరిపల్లి సత్యనారాయణ రాజు, స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి సాగునీటి కాలువల గోడు పట్టదా?

- సాగునీరుకై పూడుకుపోయిన కాలువలను గ్రామస్తులు శ్రమదానం
- 100 కు పైగా ఎకరాలకు సాగునీరు అందని దుస్థితి
- సాగునీటి కోసం చెక్ డ్యాం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్
- వైఎస్ఆర్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు
- సొవ్వ మాజీ సర్పంచ్ పొట్టంగి రాంప్రసాద్









**ఆలూరి జిల్లా/డుంబ్రిగూడ, మార్చి 11(ప్రజా ప్రతిభ)**

డుంబ్రిగుడ మండలంలోని సొవ్వ పంచాయితీ దేముడువలస గ్రామంలో సాగునీటి కాలువలు పూడుకుపోయి, తుప్పలు పెరిగిపోవడంతో సాగునీరు సకాలంలో అందక గ్రామానికి చెందిన 92 కుటుంబాలకు సంబంధించిన రైతులు ఆవేదన చెందుతున్నారు. వందలాది ఎకరాలకు సాగునీరు అందించే సాగునీటి కాలువల పరిస్థితి దయనీయంగా ఉంది. కాలువలలో వచ్చే సాగునీటిపై ఆధారపడిన రైతుల భూములకు సాగునీరు అందని దుస్థితి కొనసాగుతోందని, చెక్ డ్యాం, కాలువలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అనేకమార్లు ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిలో తెలియపరిచిన స్పందన కరువైందని, గతేడాది చెక్ డ్యాం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ దృష్టిలో తెలియపరిచడంతో అధికారులు వచ్చి సర్వే చేసి వెళ్లారు కానీ, పనులు చేపట్టలేదు. కూటమి నాయకులు ఎన్నికల సమయంలో ఊరూరా తిరిగి రైతులను ఆదుకుంటామని, సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి ప్రోత్సహిస్తామని ఎన్నెన్నో ప్రగల్భాలు పలుకుతూ తీరా అధికారంలోకి వచ్చాక రైతులను కనీసం పట్టించుకోవడంలేదు లేదని విమర్శలు గుప్పించారు వైసీపీ నేత, మాజీ సర్పంచ్ పొట్టంగి రాంప్రసాద్. రైతులు స్వచ్ఛందంగా కదిలి శ్రమదానంతో కాలువలు కొంతవరకు బాగుచేసుకొని సాగునీరు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని, చెక్ డ్యాం లేక, కాలువలు సరిగా లేకున్నా సాగు చేసుకుంటున్న రైతులు ఆవేదనను ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, అధికారులు గుర్తించి చెక్ డ్యాం నిర్మించి, సాగునీటి కాలువల నిర్మాణాభివృద్ధి చేపట్టాలని డిమాండ్ చేశారు.

## పేదల, ప్రభుత్వాల భూములాక్రమించిన

# పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి

- తోట జీవన్న, జిల్లా కార్యదర్శి సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ డిమాండ్
- భూ అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు పెడతామని ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నాము




**అనంతగిరి, మర్చి 11(ప్రజాప్రతిభ ):**

భూ దురాక్రమణలకు పాల్పడిన పెత్తందార్లు, కార్పొరేట్లు, ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకొని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. భూ దురాక్రమణలకు పాల్పడితే పీ డీ యాక్టు పెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ప్రకటనను సిపిఐ (ఎమ్ ఎల్ )రెడ్ స్టార్ పార్టీ గా స్వాగతిస్తున్నామని జిల్లా కార్యదర్శి తోట జీవన్న అన్నారు. ఈ మేరకు బుధవారం పార్టీ కార్యాలయం లో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మీ భూమి.. మీ హక్కు అంటున్న సిఎం చంద్రబాబు ఆచరణలో 'మీ భూమి మా పెత్తందార్ల హక్కు' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. అవసరం వున్నా.. లేకున్నా అభివృద్ధి జపం చేస్తూ వేలాది ఎకరాలు రైతుల నుంచి వారి ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేకుండా బలవంతంగా గుంజుకుంటున్నారని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై పీడీ యాక్టు పెడుతున్నారని, తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, రైతులను, కూలీలను, వృత్తిదారులను బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ నిరంకుశ పద్ధతులకు స్వస్తి చెప్పి దురాక్రమణకు పాల్పడుతున్న బడా వ్యక్తులపై ప్రభుత్వానికి ధైర్యం ఉంటే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ గీతం యూనివర్సిటీ యాజమాన్యం.. ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా ఏమి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. కానీ రైతుల భూముల కోసం పోరాడుతున్న అప్పలరాజును పీడీ యాక్టు కింద జైలుకు పంపించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదన్నారు. ఇలాంటివి చాలా ఉదారణలు న్నాయని, పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పిస్తామని నమ్మబలికి ఏళ్లు గడుస్తున్నా.. పరిశ్రమలు పెట్టకుండా, భూములను తాకట్టు పెట్టి, బ్యాంకు రుణాలు తీసుకొని ఎగ్గొట్టిన వారు, పరిశ్రమలు పెట్టకుండా రియల్ ఎస్టేటుకు మళ్లించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర భూస్వాములు అధికారులతో కుమ్మక్కై అక్రమంగా భూములు తమ స్వాధీనంలో పెట్టుకున్నారని, గిరిజన పేదలకు న్యాయం దొరకడం లేదని, నలభై, యాభై ఏళ్లుగా దళితులు తదితర నిరుపేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను పెత్తందార్లు లాగేసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల భూ హక్కులను గుర్తించడం లేదని, రొయ్యలు, చేపల చెరువులకు బినామీగా అసైన్డ్ భూములు మారిపో యాయని తెలిపారు. దీర్ఘకాలంగా22ఏ కింద పేద, మధ్య తరగతి రైతుల భూములను వివాదంగా మార్చిన వాటిపై అధికారుల చుట్టూ కాళ్లరిగేటట్లు తిరుగుతున్నా పరిష్కారం కావడం లేదని తెలిపారు. ఏడాదిలోగా పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లయినా పరిష్కరించడంలో విఫలమైందని, ఇప్పుడు మరలా ఇంకో సంవత్సరం అంటున్నారని, దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి జూన్‌లోగా పరిష్కరించాలని సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి తోట జీవన్న కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నవ్యంధ్రప్రదేశ్ రైతు -కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు గరుగుబిల్లి సూరయ్య, యువజన సంఘం జిల్లా కార్యదర్శి పాడి చిరంజీవి పాల్గొన్నారు.

## ఆదివాసులకు 100% ఉద్యోగాలు కల్పించాలి..

- డా. తనూజ వినయ్ (ఎంపీ)
- అరుకు పార్లమెంట్ సభ్యురాలు (ఎంపీ) డా. తనూజ వినయ్ నేతృత్వంలో
- భారత కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జుయాల్ ఓరమ్ గారిని కలిసిన గిరిజన ప్రజా సంఘాల ప్రతినిధులు..



**అరకులోయ, మర్చి 11 (ప్రజాప్రతిభ ):**

అరుకు పార్లమెంట్ సభ్యురాలు (ఎంపీ) డా. తనూజ వినయ్ నేతృత్వంలో గిరిజన ఆదివాసీ ప్రజా సంఘాల సమాఖ్య, వివిధ ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కేంద్ర గిరిజన మంత్రిని కలిసి ఆదివాసి గిరిజన ప్రాంతాల సమస్యలను వినిపించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా జీవో నంబర్ 3 రద్దు కారణంగా గిరిజన విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల అర్హత కలిగిన గిరిజన బి.ఎడ్ యువకులకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఉదాహరణలతో సహా వివరించారు. అదేవిధంగా జిల్లాల పునర్విభజన కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఎదురవుతున్న సమస్యలను వివరించి, అల్లూరి జిల్లాను జోన్--1లోనే కొనసాగించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇంకా పాడేరు మన్య ప్రాంతంలో ఉన్న అపారమైన బాక్సైట్ ఖనిజ నిక్షేపాల తవ్వకాలు ప్రారంభించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ తవ్వకాలు జరిగితే పచ్చని పర్యావరణం దెబ్బతిని గిరిజనుల జీవన విధానం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆ ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన ఈ బృందంలో ఎంపీ డా. తనూజ వినయ్ తోపాటు ఉపాధ్యాయ సంఘ నాయకులు బీటీఏ అధ్యక్షులు వల్ల సలీం, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ, బట్టి చిన్నారావు, మోరీ విజయభాస్కర్, రాజు, ఎస్.భాస్కరరావు, మొశ్య సత్యారావు, రమేష్, టి.రాజేష్, ప్రభాకరరావు, మొదకొండ మానసయ్య, బాబూరావు పాల్గొన్నారు. ప్రతినిధులు వినిపించిన సమస్యలను కేంద్ర మంత్రి సావధానంగా విని, వాటిపై సానుకూలంగా స్పందించి తగిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎంపీకి హామీ ఇచ్చారు.

## గిరిజన విద్యార్థులకు

# నిత్యవసర సరకులు పంపిణీ

- ముఖ్యతిధిగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు






**అనంతగిరి, మర్చి 11 (ప్రజాప్రతిభ ):**

అనంతగిరి స్థానిక ప్రామిస్ధ లాండ్ ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యలో దాతల సహకారంతో అనంతగిరి మండలములో గల అనంతగిరి, కాశీపట్నం, గ్రామ పంచాయతిల పరిధిలో గల పల్లంవలస, సారవని పాలెం , సీతంపేట ,అనంతగిరి పంచాయతీల అనంతగిరి, భారజోల , లక్ష్మి పురం , గ్రామాలలో గల పాఠశాల విద్యార్థులకు నిత్యావసరల సరకులు ఐటమ్స్ అయిన బిర్యాని బెల్ రైస్ ఐదు కేజీ లు, రిఫండ్ అయిల్ కేజీ, కారంపేకట్, సాల్ట్ పేకట్, టీ పొడి,,నిత్యవసర సరుకులు సామాగ్రిలు సుమారు 180 మంది పేద పిల్లలకు అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు చేతులు మీదుగా ఉచితంగా పంపిణీ చేయుట జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న ప్రామిస్ లాండ్ సంస్థ అధ్యక్షురాలు అయిన దీసరి దేముడమ్మ,మరియు సంస్థ ట్రెజర్ అయిన కుమార్ ఈ కార్యక్రమం ముఖ్యతిదిగా పాల్గొన్న జడ్పీటీసీ గంగరాజు మాట్లాడుతూ సంస్థ దాతల నుండి మరియు సంస్థ ప్రామిస్ లాండ్ ట్రైబుల్ వెల్ఫేర్ అసోసియేషన్, జన్ పిటర్ మెమోరియల్ ఫౌండేషన్, ప్రామిస్ లాండ్ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,సభ్యుల సహకారంతో విద్యార్థులలో విద్య పై ఆ శక్తి పెంచే దిశగా పైన తెలిపిన మెటీరియల్స్ పంపిణీ చాలా అదృష్టంగా భవిస్తున్నాము అన్ని కొనియాడారు. అదేవిధంగాకార్యక్రమం లో విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత మరియు ప్రభుత్వ పాఠశాలలో లభించు పౌష్టికాహారం, అదేవిధంగా ఇంటివద్ద లభించే పదార్థములతో సులభంగా పౌష్టికాహారం తయారుచేసుకొని తీసుకోవాలి అని మరియు సీజనల్ గా వచ్చే అనారోగ్య సమస్యలపై తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశు భ్రత ముఖ్యంగా త్రాగునీరు మరగ కాచి త్రాగాలని సంస్థ సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించుట జరిగిందని తెలియజేశారు. కార్యక్రమం సారవని పాలెం స్కూల్ చైర్మన్ కే.సింగులు, ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది,సంస్థ ప్రోగ్రాం ఇన్చార్జి అయిన దీసరి బుద్ధ రాజు మరియు సంస్థ సిబ్బంది సాయి, సామ్యూల్ పాస్టర్, జన్ని సింహాద్రి , అప్పలరాజు కృష్ణ, పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ

- ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి
- జమ్మదేవిపేట గురుకుల బాలికల విద్యాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమం
- విద్యార్థినులకు స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం







**శృంగవరపుకోట, మార్చి 11 (ప్రజా ప్రతిభ - ఎం.రమణ):**

లక్కవరపుకోట మండల పరిధిలోని జమ్మదేవిపేట గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలికల విద్యాలయంలో బుధవారం శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతీ మాత విగ్రహావిష్కరణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శారదా సేవా సంఘం మరియు ఎస్ఎంసీ సభ్యులు విరాళంగా అందజేసిన జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు చదువుల తల్లి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దాతల సహకారంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం విద్యార్థినుల సౌకర్యార్థం ప్రభుత్వం కేటాయించిన సుమారు రూ.2.50 లక్షల నిధులతో జ్యోతిబాపూలే విద్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి (ఆర్వో) వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ మంచినీటి సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడటం తమ బాధ్యతని పేర్కొన్నారు. పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయం వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించడం వల్ల పిల్లలకు మంచి భవిష్యత్తు లభిస్తుందని ఆమె అన్నారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినులతో మాట్లాడి, ఎలాంటి భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శారదా సేవా సంఘం ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ కొట్యాడ ఈశ్వరరావు, గొంప దుర్గా ఉమేష్, స్కూల్ ప్రిన్సిపల్ యు.వి. పాత్రో, సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## యుద్ధం వద్దు..

# గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

- ఇరాన్‌పై అమెరికా యుద్ధానికి వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా




**శృంగవరపు కోట, మార్చి 11 (ప్రజా ప్రతిభ / ఎం. రమణ):**

శృంగవరపు కోట మండలంలో సామాన్య ప్రజలపై భారాన్ని మోపే విధంగా గ్యాస్ ధరలను పెంచడం అన్యాయమని, వెంటనే వాటిని తగ్గించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ఇరాన్‌పై అమెరికా యుద్ధ చర్యలను వెంటనే ఖండించాలని కోరుతూ బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యుద్ధాలు జరిగితే దాని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా సామాన్య ప్రజలపై పడుతుందని అన్నారు. ఇప్పటికే పెరుగుతున్న ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్యాస్ ధరలు పెరగడం వల్ల మధ్యతరగతి మరియు పేద కుటుంబాలపై మరింత భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈ. కామేశ్వరరావు, ఎస్.కోట నియోజకవర్గ కార్యదర్శి కండిపిల్లి భీముడు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగంపేటలో భీమలింగేశ్వర స్వామి

# ఆలయ తృతీయ వార్షికోత్సవం

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట, మార్చి 11 (ప్రజా ప్రతిభ - ఎం. రమణ):**

లక్కవరపుకోట మండలంలోని లింగంపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వర స్వామి వారి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రొంగలి రాధ ఆహ్వానం మేరకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తిభావంతో చేసే ఆరాధన మనసుకు ప్రశాంతతను ఇస్తుందని తెలిపారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో ఐకమత్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పరమశివుడిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ పుట్టా శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పరవాడలో మరో కాలుష్యం కుంపటి పెట్టొద్దు



**పరవాడ మార్చి 11 (ప్రజా ప్రతిభ):**

సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్ పరవాడ మండల కేంద్రమైన పరవాడకి ఆనుకొని ఏపీఐఐసీ ఫేస్ 2 పరిశ్రమల నిర్మించడానికి సన్నహాలు చర్యలు చేపట్టింది. పరిశ్రమలకి సేకరించిన భూములను సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గని శెట్టి రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ ఏపీఐఐసీ ఫేజ్ 2 విస్తరణ పనుల్లో రైతులు తమ విలువైన భూములను కోల్పోయారని అయితే మరోసారి గ్రామం మరో కాలుష్య కుంపటికి గురి కాబోతుందని అన్నారు. ఏపీఐఐసీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిశ్రమ నిర్మాణ పనులను నిలుపుదల చేసి గ్రీన్ బెల్ట్ బఫర్ జోన్ 500 మీటర్లు గ్రామాన్ని ఆనుకొని ఏర్పాటు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు దీనితో పాటుగా గ్రామ రైతులు జిరాయితి భూములను గ్రీన్ బెల్ట్ గా చూపించడం అన్యాయమన్నారు. దీనివల్ల రైతులు జిరాయితి భూములు అమ్ముకోవడానికి గాని ఇల్లులు కట్టుకోవడానికి గాని అవకాశం లేకుండా పోతుందని అన్నారు పరవాడ గ్రామాన్ని ఆనుకొని పరిశ్రమలు నిర్మాణాలు చేస్తేకాలుష్యం మరింత పెరిగి గ్రామంలో జబ్బులు మరిన్ని పెరిగిపోతాయి అని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికే ఫార్మా పరిశ్రమల వలన తీవ్రమైన కాలుష్యంతో గుండె జబ్బులు, కిడ్నీ, క్యాన్సర్ లాంటి జబ్బులతో అల్లాడుతున్నారని దీనికి తోడు మరో కాలుష్య కుంపటి పెట్టడం అన్యాయమన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి గ్రామాన్ని ఆనుకొని పరిశ్రమలకు మధ్యలో గ్రీన్ బెల్ట్ బఫర్ జోన్ ఏర్పాటుచేసి పరవాడలో గ్రామసభ ఏర్పాటుచేసి ప్రజల ఆమోదం మేరకే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో రైతుల కుటుంబాలకు స్థానికులకు 75 శాతం ఉపాధికి అగ్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలుష్య కారక పరిశ్రమలు నిర్మించమని అగ్రిమెంట్ లో పేర్కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పైడితల్లి సర్వేశ్వరరావు ఏరుకు నాయుడు సిహెచ్ అప్పారావు అప్పలనాయుడు సంతోష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# “ట్రాఫిక్ సైనికులు” కార్యక్రమం ప్రారంభం

- 206 మంది ట్రాఫిక్ సైనికులతో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ప్రారంభం





**విశాఖ బ్యూరో సత్య, మార్చి 11( ప్రజా ప్రతిభ ):**

విశాఖపట్నం నగరంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచడం లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు ప్రజల సహకారంతో చేపట్టిన “ట్రాఫిక్ సైనికులు” అనే వినూత్న కార్యక్రమాన్ని నగర పోలీస్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. మొత్తం 206 మంది ట్రాఫిక్ సైనికులతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సైనికులు నగరంలోని ముఖ్య కూడళ్లలో, పాఠశాలల సమీప ప్రాంతాల్లో, మార్కెట్లు మరియు ఆసుపత్రుల వద్ద రద్దీ సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు సహాయపడాలని సూచించారు. అలాగే ప్రధాన కూడళ్లలో పాదచారులు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు సురక్షితంగా రోడ్లు దాటేలా సహాయం చేయాలని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు, సీట్‌బెల్ట్‌లు ఉపయోగించేలా అవగాహన కల్పించాలని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పండుగలు, ర్యాలీలు మరియు వి.ఐ.పి.ల రాకపోకల సమయంలో ట్రాఫిక్‌ను సమర్థంగా నిర్వహించడంలో ట్రాఫిక్ సైనికులు సహకరించాల్సి ఉంటుందని చెప్పారు. సిగ్నల్ ఉల్లంఘన, తప్పు పార్కింగ్ మరియు వేగంగా వాహనాలు నడిపే వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స అందేలా చూడడంతో పాటు అవసరమైతే అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వాలని కూడా సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలను చూపించి, ప్రమాదాలకు గల కారణాలను కూడా పోలీస్ కమిషనర్ వివరించారు. ఈ రోజు నుంచి ట్రాఫిక్ సైనికులు సంబంధిత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో తమ విధులను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఉప పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) కె. ప్రవీణ్ కుమార్, సహాయ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) ఎస్. వాసుదేవ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రంపఎర్రం పాలెం పాఠశాలకు

# ఫర్నిచర్ పరీక్షకికి ట్లు బహుకరణ

**గోకవరం మార్చి 11 (ప్రజా ప్రతిభ న్యూస్)**

స్థానికరంరంపయర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే పార్టీ హెచ్ఎం కలుం అబ్బులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు 12 వేల రూపాయలు విలువచేసే బీరువాను సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్ ఎస్ఎంసి చైర్మన్ గంటా శ్రీను స్కూల్ మెట్ ప్రెసిడెంట్ కాకర విష్ణు,చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. బహుకరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థులు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు అయిన పలివెల దేవి మనీషా ఎలమంచిలి సాయి దుర్గ పెనుగొండ స్మైలి లు 8000 రూపాయలతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు వ్రాయటానికి పరీక్ష కిట్లు 85 మంది ౦౦ఏ విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పెదిరెడ్ల రాజు మాట్లాడుతూ ఎస్ ఎస్ సి పరీక్షలులో మంచి ఉత్తీర్ణత సాధించాలని మంచి విలువలుతో ముందుకు వెళ్లాలని తెలియజేసారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె లక్ష్మీనారాయణ,వరలక్ష్మి, కిరణ్ బాబు,భాస్కరరావు,సుబ్బారావు,రాంబాబు,ప్రకాశరావు దొర, బాల సుబ్రహ్మణ్యం బాలు దొర ఆదిరెడ్డి రామకృష్ణ పెనుగొండ కుమారి లక్ష్మీకాంతం బాలు మొదలగు వారు పాల్గొన్నారు







## కాంద్రు వారి వివాహ వేడుకలో

# పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం మార్చి 11 (ప్రజా ప్రతిభ న్యూస్)**

సీతానగరం మండలం చిన్నకొండెపూడి గ్రామంలో ఘనంగా జరుగుతున్న కాంద్రు వారి వివాహ వేడుకలో పాల్గొని కాంద్రు శ్రీ వెంకట నారాయణ (లేటు) వారి కుమారుడు నూతన వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియాజేసిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణవీరి వెంట జనసేన తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత కుటుంబాలకు కంబాల చేయూత

**- పలు కుటుంబాలకు 20 వేలు**

**ఆర్థిక సహాయం,100 కిలోల బియ్యం పంపిణీ**

గోకవరం మార్చి 11 (ప్రజా ప్రతిభ న్యూస్)

ఆపదలో ఉన్న పలు దళిత కుటుంబాలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారుగోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామానికి చెందిన ఎద్దు దుర్గారావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఈ విషయాన్ని దళిత యువతవిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగాస్పందించిన ఆయన 5 వేలు రూపాయలు నగదు 25 కిలోల బియ్యం ప్రకటించారు వాటిని దళిత యువత దుర్గారావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదు బియ్యం అందజేశారుఅలాగే గోకవరం సంజీవయ్య నగర్ కి చెందిన కొల్లి వెంకటేశ్వర్లు ఇటీవలే మృతి చెందాడు అతని కుటుంబానికి 5 వేలు నగదు 25 కిలోల బియ్యం కంబాల శ్రీనివాసరావు ప్రకటించారు వాటిని దళిత యువతి వెంకటేశ్వర్లు కుటుంబానికి అందజేసి, వారిని పరామర్శించారుసంజీవయ్య నగర్ చెందిన సామంతుల యేసు ఇటీవలే మృతి చెందారు వారి కుటుంబానికి కంబాల శ్రీనివాసరావు 5వేలు రూపాయలు నగదు 25 కిలోల బియ్యం ప్రకటించారు వాటిని దళిత యువత యేసు కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారుసంజీవయ్య నగర్ చెందిన చిడిపే నూకరాజు ఇటీవలే మృతి చెందారు వారి కుటుంబానికి కంబాల శ్రీనివాసరావు 5 వేలు నగదు, 25 కిలోల బియ్యం ప్రకటించారు వాటిని దళిత యువత నూకరాజు కుటుంబ సభ్యులకు అందజేసి వారిని పరామర్శించారుఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దాడ వెంకన్న దొర కందికట్ల మూర్తి, కేబుల్ రాజు పిల్లి హర్ష, వెంకన్న బేధంపూడి కిషోర్ వీరశూర్ల కార్తికేయ కొల్లపు చందు నేతల నిఖిల్ సామంతుల సంజయ్ మచ్చా వేణు కందికట్ల రాజేష్ మచ్చా జయమ్మ కందికట్ల రాజేశ్వరి గోలి రత్నశ్రీ, వరసాల జ్యోతి బల్లవరపు గ్రేస్ యువత పాల్గొన్నారు



## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెల పంపిణీ



మాడుగుల మార్చ్ 11 ప్రజా ప్రతిభ

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ జన్మదినోత్సవం సందర్భంగా, బుధవారం మాడుగుల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం, మాడుగుల శ్రీ సాయిబాబా మందిరంలో పేదలకు అన్నదానం కార్యక్రమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను మరువాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా, మాడుగుల టిడిపి టౌన్ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొట్నాల త్రినాధ రావు, టౌన్ కార్యదర్శి వడ్డాది బాబు, కే నానాజీ, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీడి పంటకు వాతావరణ బీమా అందజేయాలి




మాడుగుల మార్చ్ 11 ప్రజా ప్రతిభ

అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండలం శంకరం పంచాయతీ లో రాయిపాలెం గ్రామం లో కేజీ జీడీ పిక్కలకు ప్రభుత్వ మద్దతు ధర 200/ రూ,,ఇవ్వాలని రాష్ట్రంలో జీడి పంటను గుర్తించాలని జీడి పిక్కల ధర నిలకడగా ఉండాలని దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి గిట్టు బాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ బుదవారం రాయిపాలెం గ్రామాలలో జీడి తోటల్లో గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు విరిగి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి. ఇరట.నరసింహమూర్తి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కే. భవాని. పల్గొని మాట్లాడారు జీడి పిక్కలు 80 కేజీల బస్తా 18000 మద్దతు ధర ఇవ్వాలి. రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జీడి పంట విస్తరణకు మరియు నిర్వహణకు గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలి. జీడి తోటలలో అంతర కృషి పరికరాలు ఉచితంగా రైతులకు అందించాలి. జీడి పరిశోధన కేంద్రాలు ప్రాంతాల వారీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా జీడి తోట అభివృద్ధికి రైతులకు జీడి తోటలలో పనులు కల్పించాలి. జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలి. రైతు వారి సాగు విస్తీర్ణం నమోదు చేసి జీడి పంటకు వాతావరణ భీమా అమలు చేయాలి. జీడిపంట ప్రాంతాల్లో జీడి పిక్కలు జీడి పండ్లు ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు జీడి పంటకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడం.అన్యాయమన్నరు అసెంబ్లీ సమావేశాల్లో జీడీ మద్దతు ధర నిలకడగా ఉండాలని. మార్కెట్ సౌకర్యం కోసం చర్చించాలని కోరారు జీడి పంట విస్తరణ, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో. జీడి రైతుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని జీడి పిక్కల గిట్టుబాటు ధర, జీడిపిక్కల ధర నిలకడగా ఉండాలని మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు.బి.టి.దోర జన్ని దేముడు. సాగరి ఈశ్వరరావు. ఇరట. దేముడు. సాగరి. భీమరాజు. జన్ని.నందకూమార్. సోమల.నరసింగరావు. సిదరి.శాంతి. ఇరట.ముసిలమ్మ. సోలం.దేవి. సోలం.కళ్యాణి. అధిక సంఖ్యలో జీడి రైతులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడు గుడికి విరాళాలు వెల్లు



మాడుగుల మార్చ్ 11 ప్రజా ప్రతిభ

మాడుగుల జగ్గన్న చావిడి వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కృష్ణుడి గుడి నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. మణ్యంజ్యోతి సేవా సంస్థ సభ్యులు కెల్లా సోమేశ్వర రావు రూ. 10,000, శ్రీలేఖ ట్రాన్స్పోర్ట్ ప్రతినిధి అన్నంనేడి శ్రీనువాస్ రూ. లక్ష, పల్లేల భాస్కరరావు రూ. 10,000 విరాళం అందించారు. మాజీ సర్పంచ్ స్వర్గీయ మండల జయశ్యామలరావు కుటుంబ సభ్యులు పాల రాతి విగ్రహాన్ని అందించనున్నట్లు మన్యం జ్యోతి సేవా సంఘం అధ్యక్షులు మండల సతీష్ బుధవారం తెలిపారు. త్వరలో ఆలయం ప్రారంభం కానుంది.

## కేజీ పురం పిహెచ్సిలో హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రారంభం




మాడుగుల మార్చ్ 11 ప్రజా ప్రతిభ

మాడుగుల మండలం కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభమైంది. 14 ఏళ్లు నిండిన బాలికలకు ఈ వ్యాక్సిన్ వేస్తారు. ఎంపీపీ టీవీ రాజారాం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి రోజు 23 మంది బాలికలకు టీకా వేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 240 మంది బాలికలకు 90 రోజుల వ్యవధిలో ఈ టీకా వేయాల్సి ఉంది. సెలవు దినాలు మినహా అన్ని రోజులు టీకాలు అందుబాటులో ఉంటాయి.

## చినదొడ్డిగల్లులో ఉచిత కంటి వైద్య శిబిరం

**- వందలాది మందికి పరీక్షలు, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి**






నక్కపల్లి, మార్చి 11, (ప్రజా ప్రతిభ):

మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో బుధవారం జాతీయ అందత్వ నివారణ సంస్థ (ఎంపీసీబీ), జిల్లా అంధత్వ నివారణ సంస్థ (డీబీసీఎస్), శంకర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం వందలాది మందికి ఉపశమనం కలిగించింది. వృద్ధులు, పిల్లలు, మహిళలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ శిబిరంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. బాలాజీ, వ్యాయామ ఉపాధ్యాయురాలు డా. షహనాజ్ పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా కంటి పరీక్షలు చేయించారు. కంటి సమస్యలు ఉన్న రోగులకు శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని వైద్య సిబ్బంది హామీ ఇచ్చారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శంకర్ ఫౌండేషన్‌కు, అలాగే విద్యార్థులకు పరీక్షలు చేయించిన బాలాజీ, డా. షహనాజ్‌లకు స్థానికులు అభినందనలు తెలిపారు.

## హెచ్ పివి టీకాపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

**- గర్భాశయ క్యాన్సర్ నివారణను ఈ వ్యాక్సిన్ నివారిస్తుంది**

**- 14 సంవత్సరాల నిండిన బాలికలకు హెచ్ పి వి టీకా వేయించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**





గోకవరం మార్చి 11 (ప్రజా ప్రతిభ న్యూస్)

మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ముందుగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవాలని ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. ఇందులో భాగంగా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ రామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని 14 సంవత్సరాలు నిండిన బాలికలకు వ్యాక్సిన్ వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో విలువైనదని, ఇదే వ్యాక్సిన్ ప్రైవేట్ ఆసుపత్రిలో సుమారు పదివేలకు పైగా ఖర్చు అవుతుందని ఈ వ్యాక్సిన్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. హెచ్ పి వి వ్యాక్సిన్ 80% కంటే పైగా కచ్చితమైన ఫలితాలను ఇస్తున్నట్టు శాస్త్రీయంగా నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్ ల తో పాటు జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము జగ్గంపేట నియోజవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు కన్నబాబు , మంగరౌతు రామకృష్ణ, సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్నదొర, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసి బాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చెన్నదొర, తిరుమలాయ పాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, దాసరి సీతారామకృష్ణ, బద్దిరెడ్డి బాబి,మండిగ గంగాధర్, గళ్ళ రాము,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ, పిట్ట అరుణ్ కుమార్ ఎస్ బాబు, కోన శివ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తుని యనమల షాపింగ్ కాంప్లెక్స్ అద్దెల పెంపుపై షాప్ యజమానుల నిరసన

**- బకాయిలపై విధించిన**

**అధిక వడ్డీలు రద్దు చేయాలని డిమాండ్**





తుని, మార్చి 11 (ప్రజా ప్రతిభ):

తుని పట్టణంలోని యనమల షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దెల పెంపు మరియు బకాయిలపై విధించిన అధిక వడ్డీలకు వ్యతిరేకంగా షాప్ యజమానులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులు యూనియన్‌ను ఏర్పాటు చేసుకున్నారు.ఇటీవల యనమల షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దెలు పెరగడం వల్ల వ్యాపారులకు భారంగా మారిందని వారు పేర్కొన్నారు. దీనికి నిరసనగా బుధవారం తమ దుకాణాలను మూసివేసి ఆందోళన వ్యక్తం చేశారు. అద్దె బకాయిలను సకాలంలో చెల్లించలేకపోయిన నేపథ్యంలో మున్సిపాలిటీ అధికారులు విధించిన అధిక వడ్డీలను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే షాపుల లీజు విధానంలో కొన్ని సవరణలు చేయాలని మున్సిపాలిటీ అధికారులను కోరారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని షాప్ యజమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రామకృష్ణ, సంతోష్, చిన్ని, గణేష్, రమేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక వాయిదా పడ్డ

# మండల సర్వసభ్య సమావేశం




**నాతవరం, మార్చి,11,(ప్రజా ప్రతిభ)**

పూర్తిస్థాయిలో కోరం లేకపోవడంతో బుధవారం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షులు సాగిన లక్ష్మణమూర్తి అన్నారు ఈ సర్వసభ్య సమావేశం మరలా నిర్వహిస్తామ అనేది త్వరలో తేదీని ప్రకటిస్తామని అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణమూర్తి, ,మండల వైస్ ఎంపీపీ మైనం గోపి, ఎంపీడీవో ఎం సత్య శ్రీనివాస్, జడ్పిటిసి కాపారపు అప్పలనరస తదితరులు పాల్గొన్నారు

## జనసేన ఆవిర్భావ దినోత్సవ ముందస్తు వేడుకలు

### -ఏడు వారాల స్వామివారికి ప్రత్యేక పూజలు



**నక్కపల్లి, మార్చి 11, (ప్రజా ప్రతిభ) '**

కాకినాడ జిల్లా జనసేన పార్టీ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) ఆశీస్సులతో ఈనెల 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందస్తు వేడుకల్లో భాగంగా తుని నియోజకవర్గ 8వ వార్డు జనసేన వీర మహిళ లేగ శ్రావణి సాయి ఆధ్వర్యంలో, తుని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శ్రీ గోదాదేవి మహాలక్ష్మి ఏడు వారాల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ బోడపాటి శివధత్, తుని నియోజకవర్గ సమన్వయకర్త చోడిశెట్టి గణేష్, లు పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికిన జనసేన వీర మహిళ శ్రావణి సాయి సమక్షంలో స్వామివారిని దర్శించుకుని అనంతరం వారికి శాలువా కప్పి ఆమె ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రావణి సాయి మాట్లాడుతూ... 14 వ తేదీన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం ఏడు వారాల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో పూజార్చిన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, తెలిపారు. అలాగే రాష్ట్రంలో పార్టీ అత్యున్నత స్థానంలోకి వెళ్లాలని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమాలకి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించమని ఆమె చెప్పారు. ఈ శుభ సందర్భంగా ఆలయ సేవకులకు మహిళా సేవకులకు సేవ చీరలు, పంచ కండువాలు, పంపిణీ చేశారు. అనంతరం ఆలయ సేవకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తృణధాన్యాల

# సాగుపై రైతులకు అవగాహన



**దేవరాపల్లి, మార్చి 11(ప్రజా ప్రతిభ):**

మండలంలోని వేచలం గ్రామంలో బుధవారం రైతులకు రాగి విత్తనాలు పంపిణీ చేసారు. తృణధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్ పథకం కింద నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాగులు, చోళ్లు పంటల సాగు పద్ధతులు, అధిక దిగుబడిని ఇచ్చే రకాలు, పురుగు తెగుళ్ల నియంత్రణ విధానాలపై రైతులకు వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం కొండంపూడి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. రాజ్‌కుమార్ పంట పెంపకం, పంట కోత అనంతర నిర్వహణ, నిల్వ విధానాలపై రైతులకు సూచనలు చేశారు. అలాగే నాణ్యమైన విత్తనాన్ని పంట నుంచి తీసుకుని నాలుగేళ్ల వరకు భద్రపరుచుకోవడం, తోటి రైతులకు పంచుకోవడం ద్వారా తృణధాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారిణి ఎల్.వై. కాంతమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు

## మహిళలకు హెచ్ పి వి టీకాతో

# గర్భాశయ ముక క్యాన్సర్ దూరం

### - ప్రారంభించిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ

### ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి....

**నాతవరం,11,(ప్రజా ప్రతిభ )**

హెచ్ పి వి వ్యాక్సిన్ రక్షణకు ఒక అవకాశమని, సంరక్షణకు ఒక దశని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ అన్నారు.బుదవారం మండల కేంద్రమైన నాతవరం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉచిత హెచ్ పి వి టీకాను తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,డాక్టర్ ప్రసన్న కుమార్ నాగభూషణం లాంఛనంగా ప్రారంభించారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద హెచ్ పి వి టీకాను ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో సుమారు పదివేల రూపాయలు విలువైన 'గార్డసిల్'-4 వ్యాక్సిన్ ను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందజేస్తుందని 14 ఏళ్లు నుండి 15 ఏళ్లు నిండని బాలికలకు మాత్రమే ఈ టీకాను ఒకే డోసులో ఎడమ చేతికి ఇవ్వడం జరుగుతుందన్నారు.రాబోయే మూడు నెలల పాటు అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ పి వి వ్యాక్షన్ పంపిణీ కొనసాగుతుందని డాక్టర్ ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాపారపు అప్పలనరస, మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్, పారుపల్లి కొండబాబు, శృంగవరం నాతవరం పిఎసిఎస్ చైర్ పర్సన్స్ అప్పిరెడ్డి మాణిక్యం, సింగంపల్లి సన్యాసి దేముడు, సర్పంచ్ గొలగాని రాణి, వైఎస్ఆర్సిపి మేధావుల విభాగం అధ్యక్షులు పైల పోతురాజు, శెట్టి



లోవ, ఎం పి హెచ్ ఓ కెవి రమణ, పి బైరాగి, తెలుగుదేశం పార్టీ నాయకులు బంగారు సూరిబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గర్భాశయ క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యం

### - ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

### - దేవరాపల్లిలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం




**దేవరాపల్లి, మార్చి 11(ప్రజా ప్రతిభ):**

మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తోందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. బుధవారం దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తొలి దశలో భాగంగా 30 మంది బాలికలకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే అడ్డుకోవడానికి ఈ వ్యాక్సిన్ అద్భుతంగా పనిచేస్తుందని వివరించారు. 9 నుంచి 14 ఏళ్ల లోపు బాలికలకు ఈ టీకా వేయించడం




వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా నివారించవచ్చని, తల్లులందరూ బాధ్యతగా తమ పిల్లలకు టీకాలు వేయించాలని పిలుపునిచ్చారు. బయట మార్కెట్‌లో వేల రూపాయలు ఖర్చయ్యే ఈ టీకాను ప్రస్తుతం 14 నుంచి 15 సంవత్సరాల వయసు గల బాలికలకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని గుర్తుచేశారు.నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన బాలికకు ఈ రక్షణ కవచం అందాలని, ఇందుకోసం తల్లులు చొరవ చూపాలని ఆయన పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పైల ప్రసాదరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, నాయకులు చల్లా నానాజీ, శరకాన సూర్యనారాయణ, పూడి సత్యారావు, బండారు రామారావు, చల్లా తాతీయ్యలు, కర్రి నాయుడు, అల్లు శ్రీనివాస్, కడిమి నాగేశ్వరావు (కెఎన్ఆర్), గర్రెడ్డి కొండలరావు (జికె), తహశీల్దార్ పి. లక్ష్మి దేవి, ఇంచార్జ్ ఎంపీడీఓ ఎస్. కిరణ్ వర ప్రసాద్, వైద్యాధికారిణులు ఈ. పూజ్య మేఘన, వనజ, సిహెచ్ఓ ఎం. ఆనంద్, హెచ్ఎస్ పుష్పరాజు మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబటి వ్యాఖ్యలకు నిరసనగా లక్ష సంతకాల సేకరణ

### - మాడుగుల నియోజకవర్గంలో ప్రజల నుండి విశేష స్పందన

### - ఇప్పటివరకు 42 వేల సంతకాలు సేకరణ

**దేవరాపల్లి, మార్చి 11(ప్రజా ప్రతిభ):**

వైఎస్సార్సీపీ నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మాడుగుల నియోజకవర్గంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతోంది. తారువా గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు అల్లు శ్రీనివాసరావు చేపట్టిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా దేవరాపల్లిలో బుధవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అల్లు శ్రీనివాసరావును అభినందించారు. ఇప్పటివరకు 42 వేలకుపైగా సంతకాలు సేకరించినట్లు ఎమ్మెల్యేకు శ్రీనివాసరావు వివరించారు. ప్రజల నుంచి లభిస్తున్న మద్దతుతో లక్ష సంతకాల లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుంటామని ఆయన తెలిపారు. సేకరించిన సంతకాల జాబితాను మంత్రి నారా లోకేష్‌కు అందజేసేందుకు ఎమ్మెల్యే సానుకూలత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూడా అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండిస్తూ సంతకం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను దెబ్బతీశాయని ఆయన అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, చల్లా నానాజీ, శరకాన సూర్యనారాయణ, పూడి సత్యారావు, బంధం అప్పలరాజు,



చల్లా తాతయ్యలు, కడిమి నాగేశ్వరరావు (కెఎన్ఆర్), గర్రెడ్డి కొండలరావు (జికె), తేడా చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాద

# దాడులను ఖండించమంటూ పిడిఎస్ ఓ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ!

**వెంకటగిరి, మార్చి 11(ప్రజా ప్రతిభ (:**

అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడులను ఖండించమంటూ పిడిఎస్ ఓ ఆధ్వర్యంలో వెంకటగిరిలో బుధవారం నిరసన ర్యాలీ జరిగింది.ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ లు దాడి చేసి ఇరాన్ ముఖ్య నాయకుడు ఖమైనీ ని హత్య చేయడంతో పాటు 165 మంది పాఠశాల విద్యార్థినులను, వేలాదిమంది పౌరులను దుర్మార్గంగా హత్య చేయడాన్ని పిడిఎస్ఓ ఖండిస్తోందని పిడిఎస్ఓ ఏరియా కన్వీనర్ సిహెచ్ పవన్ అన్నారు. విశాఖపట్నంలో జరిగిన నేవీ డే కి రిహార్సల్ కోసం వచ్చి వెళ్తున్న ఇరాన్ యుద్ధనౌకను అమెరికా పేల్చివేసి 120 మంది నావికా సిబ్బందిని హత్య చేయడం దారుణం అన్నారు. మన అతిథులుగా వచ్చిన వీరిని హత్య చేస్తే భారత్ ఖండించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల వెనిజులా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిన అమెరికా నేడు ఇరాన్, లెబనాన్ లపై బాంబులు వర్షం కురిపిస్తోందన్నారు. సార్వభౌమత్వం కలిగిన వెనిజులా, ఇరాన్ దేశాలను ఆక్రమించి ఆయిల్ వనరులను దోచుకునేందుకే అమెరికా ఈ దారుణానికి వడిగట్టిందన్నారు. యుద్ధం వద్దు శాంతి కావాలని ప్రజలందరూ గొంతు విప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు తేజు, మనోజ్,




పవన్, బాలాజీ, ప్రసాద్ లు పాల్గొన్నారు.

# వాకపల్లిలో వైభవంగా
# అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం

**- ఆలయ 14వ వార్షికోత్సవం సందర్భంగా**
**భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**
**- గుర్రపు పరుగు పదర్శన పోటీలును**
**ప్రారంభించిన ఎమ్మెల్యే 'బండారు సత్యనారాయణమూర్తి'**





**దేవరాపల్లి, మార్చి 11(ప్రజా ప్రతిభ):**
మండలంలోని వాకపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ ఉత్సవానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. భక్తులు, గ్రామస్థులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం మహిళలు ప్రదర్శించిన కోలాట నృత్యాలు ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాయంత్రం నిర్వహించిన గుర్రపు పరుగు ప్రదర్శన పోటీలను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. పోటీల్లో పాల్గొన్న గుర్రాలు తమ పరుగుతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విజేతలకు నగదు బహుమతులు అందజేసారు. ఎంపీటీసీ పెనగంటి సింహాచలం నాయుడు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల టిడిపి అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ తదితరులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఉత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. గ్రామస్థులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.


## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో ఎం, సత్య శ్రీనివాస్




**నాతవరం, మార్చి, 11,(ప్రజా ప్రతిభ)**
బుధవారం నాతవరం గ్రామం లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సత్య శ్రీనివాస్వేతన దారులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న వేతన దారులు అందరూ ఉపాధి పనికి వచ్చి ప్రతి జాబ్ కార్డ్ దారులు 100 రోజులు పని పూర్తి చేసుకోవాలి అని ,307 రూ సరాసరి వేతనాలు వచ్చేలా రెండుపూటల పనులు చేసుకోవాలి అని సూచించారు. వి బి జి రామ్ జి కొత్త చట్టం అమలు లోకి రాగానే 100 నుండి 125 రోజులు పాటు పనులు కల్పిస్తాం అని, వేతన దారులు ,రైతులు జీవన ప్రమాణాలు పెంచే పనులు,మౌలిక వసతులు కల్పించే పనులు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో, డీ , కొండాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ రాఘవ ,మేట్ లు శ్రామికులు పాల్గొన్నారు.

## గొడిచెర్లలో బాలికలకు ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్

**- క్యాన్సర్ నివారణకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ముందడుగు**





**నక్కపల్లి, మార్చి 11, (ప్రజా ప్రతిభ) :**
గొడిచెర్ల, క్యాన్సర్ వ్యాధి నివారణ లక్ష్యంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసింది. బుధవారం గొడిచెర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమం అమలు కానుంది.ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, ఎంపీడీవో బి. చైతన్య, బీజేపీ నాయకులు కోసూరు శ్రీనివాసరావు, పోల్నాటి నానాజీ, నక్కపల్లి మండలం మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లల నారాయణరావు, ఐటీడీపీ ఇన్‌చార్జి బొండాడ రవిశంకర్, గెడ్డమూరి రమణ, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, ఆడపిల్లల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఈ కార్యక్రమం ప్రజలందరికీ తెలిసే విధంగా స్పష్టం చేస్తుందని తెలిపారు.

## కేసీ పెంట యానాదులకు మౌలిక వసతులు కల్పించాలి :ఏఐబిఎస్పి



**పలమనేరు మార్చి 11( ప్రజా ప్రతిభ).**
గంగవరం మండలం కొత్తపల్లి పంచాయతీకి చేరిన కేసీ పెంట యానాదులకు మౌలిక వసతులు కల్పించాలని ఆలిండియా భోజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం , జిల్లా నాయకులు మణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా బుధవారం ఏఐబిఎస్పి బృందం కెసి పెంట యానాది కాలనీని సందర్శించి గ్రామస్తులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న ఎస్టీల బ్రతుకుల్లో మార్పు తీసుకు రాలేదని అందుకు పాలకుల కళ్యాణి కారణమన్నారు. చట్టసభల్లో మాత్రం ఎస్టీలకు ప్రత్యేక బడ్జెట్ తో పాటు మౌలిక వసతులు కల్పిస్తామని డబ్బా కొడుతున్న పాలకుల మాటల్లో నిజం లేదనడానికి నిత్యం యానాదులు పడుతున్న కష్టాలే నిదర్శనం అన్నారు. అదేవిధంగా ఎస్ టి లకు అటవి సంపద వారే అనుభవించుకుని జీవనోపాదులు మెరుగుపరుచుకోవాలని చట్టం ఉన్నప్పటికీ దాన్ని పాలకుల తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఎస్టీలో అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులు దారి మళ్లించి పాలకులు జేబులు నింపుకొని ఎస్టీలను నిలువున ముంచుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం స్పందించి కేసీ పెంట యానాదులకు గ్రామంలో సిమెంటు రోడ్లు, ప్రతి ఇంటికి త్రాగు నీటి కనెక్షన్, వీధిలైట్లు, కమ్యూనిటీ భవనం, అర్హులైన వారికి ఇల్లు ఇంటి స్థలం, అర్హులైన వారికి సామాజిక పెన్షన్లు, మంజూరు చేయడంతో పాటు, అటవి సంపద వారే అనుభవించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, రత్నమ్మ, సరస్వతి, జగదీశ్వరి, మంగమ్మ , అమానుల్లా, గుర్రం సుబ్రహ్మణ్యం, సూరా శ్రీనివాసులు, రమణ, మురళి, కుమార్, రామయ్య పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో బాలికలకు ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రారంభం


**- క్యాన్సర్ రక్షణకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కృషి**





**నక్కపల్లి, మార్చి 11, (ప్రజా ప్రతిభ) :**
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆడపిల్లల ఆరోగ్యం పట్ల తన నిబద్ధతను చాటుకుంటూ, 14 సంవత్సరాలు నిండిన బాలికలకు క్యాన్సర్ వ్యాధి రాకుండా నివారించడానికి ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం పాయకరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ అమలు చేయనున్నారు.ఈ ముఖ్యమైన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, పాయకరావుపేట మండలం అధ్యక్షులు చించలపు పద్దు, టౌన్ అధ్యక్షులు యళ్ళ వరహాలుబాబు, పెద్దిరెడ్డి శ్రీను, మల్లిపెద్ది వెంకటరమణ, జూరెడ్డి ప్రసాద్, వేములపూడి అప్పారావు, పెద్దిరెడ్డి పండు, బోడపాటి శ్రీను, దువ్వ శ్రీనివాస్ యాదవ్, చిరుకురి ప్రేరాజు, ఆది రాజన్న, బోడపాటి శ్రీను, భీమ్ రెడ్డి బాబ్జీ, మంజులూరి దుర్గాప్రసాద్, ఎమిలి దుర్గాప్రసాద్ తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. బాలికల భవిష్యత్తుకు భద్రత కల్పించే ఈ అద్భుతమైన కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా సర్పంచులకు ఘన సన్మానం



**నాతవరం, మార్చి,11,(ప్రజా ప్రతిభ)**
ఇటీవల సర్పంచుల పదవీకాలం ముగుస్తుండటంతో బుధవారం మండలం లో గల సర్పంచులకు ఘన సన్మానం చేశారు డి, ఎర్రవరం, సర్పంచ్ ఇనపసప్పల సత్య, వైబి అగ్రహారం, సర్పంచ్ కోసూరు విజయలక్ష్మి, నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, సుందరకోట సర్పంచ్, వీరిని ఘన ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, ఎంపీడీవో సత్య శ్రీనివాస్, జడ్పీటిసి కాపారపు అప్పలనరస, టిడిపి పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్ నాచవరం శృంగవరం పిఎసిఎస్ చైర్పర్సన్ అపిరెడ్డి మాణిక్యం సింగంపల్లి సన్యాసి దేముడు, డీసీ మెంబర్ పారుపల్లి దాసు, మాజీ యూత్ అధ్యక్షులు శెట్టిలోవ, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన కేడీసీ విద్యార్థులు

**- ఎ.ఐ.సి.టి.ఇ సరస్వతి మెరిట్**
**స్కాలర్‌షిప్ సాధించిన అఫ్రీన్ తాజ్, సింధు**

**కుప్పం, మార్చి-11(ప్రజా ప్రతిభ):**
కుప్పం డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికై కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం బి.సి.ఎ చదువుతున్న కె. అఫ్రీన్ తాజ్, ద్వితీయ సంవత్సరం బి.బి.ఎ చదువుతున్న ఎం. సింధు అనే విద్యార్థినులు ఎ.ఐ.సి.టి.ఇ నిర్వహిస్తున్న సరస్వతి మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు కళాశాల వైస్ చైర్మన్ ఎం. సాగర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు సాధించిన ఈ విజయంతో కళాశాల ప్రతిష్ట మరింత పెరిగిందన్నారు. చదువులో ప్రతిభ చూపుతూ జాతీయ స్థాయి స్కాలర్‌షిప్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇదే ఉత్సాహంతో చదువులో రాణించాలని సూచించారు. ఎంపికైన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డి. సుధారాణి,




అధ్యాపకులు అభినందించారు. కృషి, పట్టుదలతో చదువుకుంటే మరిన్ని విజయాలు సాధించవచ్చని వారికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

# గ్లాకోమా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో గ్లాకోమా వారోత్సవాలు.
-ఈ అవకాశాన్ని గూడూరు పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలి సూపర్డెంట్ డాక్టర్ షరీనా

నెల్లూరు బ్యూరో మార్చి 11(ప్రజా ప్రతిభ):

ఈనెల 8 నుండి 14వ తేదీ వరకు గ్లాకోమా వ్యాధి నివారణ వారోత్సవాలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో భాగంగా పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్లాకోమా అంటే నీటి కాసులు లేదా కంటి నీటి ఒత్తిడి వ్యాధి అని అర్దం..ఈ వ్యాధి ప్రమాదకరమైనదని వైద్యులు అంటున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా,ఇతర వైద్యులు మాట్లాడుతూ..మధుమేహం,బి.పి ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.బిపి అనేది కంటిపై కూడా ప్రభావం చూపుతుందని తెలిపారు.నరం మీద రావడంతో కంటి సమస్యలు ఎక్కువ అవుతాయన్నారు.40 ఏళ్ళు దాటిన వారు తరచూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రతి శనివారం కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వైద్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో



ఆర్.ఎం.వో ప్రసన్న కుమారి,కంటి వైద్య నిపుణులు డాక్టర్ హెలెన్ స్మైల్ కవిత, నర్సింగ్ సూపరిడెంట్ సువర్ణ,హెడ్ నర్సు నిర్మల, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ శ్రీనివాసులు,స్టాఫ్ నర్సు వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలో ధాన్యం ధరలు తగ్గించే కుట్ర

- ఇరాన్ యుద్ధం సాకుగా తక్కువ ధరలకు మిల్లర్లు కొనుగోలు
- రైతులు నష్టపోకుండా చూడాలని వ్యవసాయ శాఖ జెడి సత్యవాణికి విజ్ఞప్తి





నెల్లూరు బ్యూరో మార్చి 11(ప్రజా ప్రతిభ):

జిల్లాలో వరి కోతలు విస్తారంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన బిపిటి రకానికి మద్దతు ధర లభించడం లేదు.కొనుగోలు కేంద్రాలలో గోతాలు లేని సిబ్బంది లేని కారణాలతో రైతులు మిల్లర్లకు దాన్యం అమ్ముకోవాల్సిన వాస్తవ పరిస్థితి స్పష్టంగా కనబడుతుంది. జిల్లాలో 90 శాతం మిల్లులలో డ్రయర్లు ఉన్నాయి. అయినా మిల్లర్లు కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతం సాకుగా చూపి పుట్టి కి 1000 రూపాయలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. ఇరాన్ యుద్ధం వలన ధాన్యం ధరలు ఇంకా పతనమవుతాయని గ్లోబల్ ప్రచారం ఊపందుకుంది.గత సంవత్సరం పుట్టికి 6000 రు. రైతులు నష్టపోయారు.ఈ సీజన్లో మిల్లర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందిని ప్రభావితం చేసి మద్దతు ధర కంటే తక్కువ రేటుకు రైతులే విక్రయించుకునే కుట్ర జరుగుతుంది.జిల్లా అధికార యంత్రాంగం ఏ ఒక్క రైతు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ జేడి సత్యవాణికి. కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులకి బిజెపి నేతలు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అల్లూరు నాగేంద్ర సింగ్. విజయశ్రీ. ఆదినారాయణ. రాములు. నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కనుపూరు జాతరకు ప్రత్యేక పారిశుద్ధ్య ఏర్పాట్లు






నెల్లూరు బ్యూరో మార్చి 11(ప్రజా ప్రతిభ):

మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కనుపూరు జాతర సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ మున్సిపల్ సానిటరీ విభాగం ఏర్పాట్లు చేసింది.ఈ కార్యక్రమంలో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్లు ధనిరాజు, వెంకయ్య, సుమన్ ఆధ్వర్యంలో మొత్తం 30 మంది పారిశుద్ధ్య కార్మికులను కనుపూరు జాతర ప్రాంతానికి పంపించారు. జాతర ప్రాంగణం, ప్రధాన రహదారులు, భక్తులు ఎక్కువగా చేరే ప్రాంతాల్లో చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులు నిరంతరం నిర్వహించేందుకు వీరిని నియమించారు.అలాగే ఈ కార్యక్రమానికి సానిటరీ మేస్త్రి షబ్బీర్ కార్మికులతో కలిసి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. జాతర సమయంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా తరచూ శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులు సూచించారు.జాతరకు వచ్చే భక్తులు కూడా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త బుట్టలను ఉపయోగించి పరిశుభ్రతను కాపాడాలని అధికారులు కోరారు.

### క్యాన్సర్ మహమ్మారి నుంచి భవిష్యత్

# తరాలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- క్యాన్సర్ పై అవగాహన కల్పించాలి
- అర్హత కలిగిన బాలిక వ్యాక్సిన్ పొందేలా కృషి చేస్తాను
- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి
-హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





నెల్లూరు బ్యూరో మార్చి 11(ప్రజా ప్రతిభ):

క్యాన్సర్ మహమ్మారి నుంచి భవిష్యత్ తరాలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని రాజీవ్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు మాత్రమే ఈ వ్యాక్సిన్ ఉచితంగా అందజేయబడుతుందని తెలిపారు.సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం ఒక్కొక్క వ్యాక్సిన్‌పై రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.4,000 వరకు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రతి ఆడబిడ్డ భవిష్యత్తు సురక్షితంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో జీవనశైలిలో మార్పులు, కలుషిత ఆహారం, గాలి, నీరు, శరీర రోగనిరోధక శక్తి తగ్గుదల వంటి కారణాలతో కొత్త కొత్త వ్యాధులుపెరుగుతున్నాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు అరుదుగా కనిపించిన హార్ట్ స్ట్రోక్‌లు, బ్రెయిన్ స్ట్రోక్‌లు, వైరల్ వ్యాధులు ఇప్పుడు సాధారణమయ్యాయని పేర్కొన్నారు. కరోనా వంటి మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం క్యాన్సర్ కేసులు కూడా పెరుగుతున్నాయని, ముఖ్యంగా మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ అధికంగా కనిపిస్తోందని అన్నారు. నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్లు వైద్యరంగంలో నమోదవుతున్నాయని వివరించారు. దాదాపు 500 రకాల క్యాన్సర్లు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారని పేర్కొన్నారు. సర్వైకల్ క్యాన్సర్ ప్రధానంగా మహిళల గర్భాశయాన్ని ప్రభావితం చేస్తుందని, భవిష్యత్తులో తల్లితనానికి ఇబ్బందులు కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. ఆడబిడ్డల ఆరోగ్యం కాపాడడం సమాజ బాధ్యత అని చెప్పారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయని వివరించారు. కావలి పట్టణంలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్ లలో, గ్రామీణ ప్రాంతాల ఆరోగ్య కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్, సీహెచ్సీల లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి బాలిక తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు మాత్రమే కాకుండా విద్యార్థులు కూడా ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పాఠ్యపుస్తకాలతో పాటు జీవన నైపుణ్యాలపై కూడా అవగాహన అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని యజ్ఞంలా తీసుకుని ప్రతి ఆడబిడ్డ భవిష్యత్తు రక్షణగా ఉండేలా చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కావలి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి అర్హత కలిగిన బాలిక వ్యాక్సిన్ పొందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ బ్రిజిత, అర్బన్ సెంటర్ వైద్యులు డాక్టర్ వివి మేఘనాథ్ చౌదరి, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పలువురు వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రైతుల సంక్షేమమే లక్ష్యంగా అన్నదాతకు

# అండగా సేవలందిస్తున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

- వరి కోతలు పూర్తయ్యే వరకు కొనుగోలు కేంద్రాల కొనసాగిస్తాం
-జలదంకి సొసైటీ చైర్మన్ కరియావుల అప్పలనాయుడు

నెల్లూరు బ్యూరో మార్చి 11(ప్రజా ప్రతిభ):

ఉదయగిరి నియోజకవర్గ రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ రైతులు ఆరుగాలు శ్రమించి పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరలతో అమ్ముకునేందుకు వారికి అందుబాటులో ఉండాలని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అడుగులు వేస్తున్నారని జలదంకి మండలం సొసైటీ చైర్మన్ కరియావుల అప్పలనాయుడు తెలిపారు.ఒకప్పుడు పంట పండితే సంతోషించాలో లేక అమ్ముకోవడానికి పడాల్సిన కష్టాలు తలుచుకుని బాధపడాలో తెలియని పరిస్థితి రైతులకు ఉండేదని రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఆ వ్యవస్థలో సమూల మార్పులు వచ్చాయని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అసౌకర్యం కలిగితే సొసైటీ చైర్మన్ అప్పలనాయుడు ఫోన్ 89850 02571 నెంబర్ కి ఫోన్ చేసి మీ అభ్యంతరాలు తెలపవచ్చని మండలం లోని రైతులకు అండగా తాను సొసైటీ కార్యాలయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.జలదంకి మండలంలోని జలదంకి, చిన్నక్రాక, అన్నవరం, గట్టుపల్లి, బ్రాహ్మణక్రాక, కమ్మవారిపాలెం, చామదల, సోమవరప్పాడు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రైతు సేవ కేంద్రా లలో ధాన్య సేకరణ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని రైతుల పేర్లు నమోదైన వెంటనే టెక్నికల్ సిబ్బంది నేరుగా కల్లాల వద్దకే వచ్చి నాణ్యతను పరిశీలిస్తారని, మిల్లర్లు అనవసరపు అభ్యంతరాలతో రైతులను ఇబ్బంది పెట్టకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామని అప్పలనాయుడు స్పష్టం చేశారు. ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధర 850 కేజీలు ధాన్యానికి 20



300 రూపాయల గిట్టుబాటు ధరను ప్రభుత్వం ఖరారు చేసిందని, ఇది అన్నదాతకు పెద్ద ఊరట అని కొనియాడారు.

# బహుజన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

పలమనేర్ మార్చి 11( ప్రజా ప్రతిభ)

బహుజన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , హైకోర్టు న్యాయవాది చింతమాకుల, పుణ్యమూర్తి పిలుపునిచ్చారు. అందులో భాగంగా బుధవారం పలమనేరు రూరల్ గంగవరం మండలం అంబేద్కర్ భవనం ఆవరణలో డి.వి. మునిరత్నం అధ్యక్షతన అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పుణ్యమూర్తి మాట్లాడుతూ బహుజన, సామాజిక ఆలోచన కలిగిన మాన్యశ్రీ కాన్సిరాం జయంతిని పురస్కరించుకొని మార్చి 15వ తేదీ ఆదివారం చిత్తూరు పట్టణమునందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో బహుజన ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటువంటి సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాల ద్వారా బహుజనులను ఐక్యమత్యం చేసి హక్కుల కోసం పోరాడే విధంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నామని గుర్తు చేశారు. అదేవిధంగా అనేక చోట్ల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని వీటన్నిటికీ పరిష్కార మార్గం దిశగా బహుజనులలో ఉన్న మేధావులు, కవులు, ఉద్యోగస్తులు, కళాకారులు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు ప్రత్యక్షం గాను ,పరోక్షంగానూ పాల్గొనాలని కోరారు. అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగం ఉన్నప్పటికీ బహుజనులు వివక్షకు, వెట్టి చాకిరికి బలైపోతున్నారని వాటి నుండి అణగారిన కులాల్లో చైతన్యం తీసుకురావాలంటే అవగాహన



సదస్సులు ద్వారా సాధ్యమవుతుందన్నారు. డి.వి. మునిరత్నం,మణి , మహేష్, శ్రీనివాసులు, రత్నమ్మ, సరస్వతి, మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న పాలకులు బహుజనుల పట్ల చిన్న చూపు చూడడం వలనే హక్కులు ఉన్న అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఘాటుగా విమర్శించారు. అందుకే మనమందరం ప్రైవేటీకరణ వ్యతిరేకించి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని, రిజర్వేషన్లు పెంచాలని, అణచి వేత ,దాడులను అరికట్టాలని భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవడానికి ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే కురుగొండ్ల సందర్శన...

### విద్యార్థినుల యోగక్షేమాలపై ఆరా...




వెంకటగిరి , మార్చి 11(ప్రజా ప్రతిభ ):

విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడాలంటే విద్యతో పాటు సౌకర్యాలు, మంచి ఆహారం కూడా అవసరమని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు.బుధవారం రాపూరులోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి వారి చదువు, వసతులు, ఆహారంపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల వంటశాలను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులకు ఇంటి రుచులు గుర్తు వచ్చేలా నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తప్పనిసరి అని చెప్పారు. వంటశాల పరిశు భ్రత, భోజన నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు.పాఠశాలలో ఉన్న వసతులపై కూడా ఆయన ఆరా తీశారు. హాస్టల్ గదులు, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించి అవసరమైన చోట మెరుగులు దిద్దాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థినుల చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.విద్యార్థినులతో మాట్లాడిన ఎమ్మెల్యే కురుగొండ్ల ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మీరు కష్టపడి చదివితే పెద్ద పెద్ద స్థానాలను అందుకోవచ్చని ప్రోత్సహించారు. మీలో చాలా మంది భవిష్యత్తులో అధికారులు, వైద్యులు, ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు.ఇంకా, “నేను మళ్లీ ఇక్కడికి వస్తాను. అప్పటికి మీ సమస్యలను నేరుగా వింటాను. మీ చదువు, వసతుల కోసం అవసరమైతే వెంటనే చర్యలు తీసుకుంటాను” అని విద్యార్థినులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆత్మీయంగా మాట్లాడటంతో విద్యార్థినుల్లో ఉత్సాహం నెలకొంది.ఎమ్మెల్యే గారి సందర్శన సందర్భంగా పాఠశాల సిబ్బంది, అధికారులు ఆయనకు పాఠశాల పరిస్థితులు వివరించారు.విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే చూపిన మానవీయ దృక్పథంపై స్థానికులు, ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు.

## స్వర్ణ గ్రామ కార్యాలయాలలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

### - ఎంపీడీవో ఏపీఆర్ కుమార్



శాంతిపురం,మార్చి 11(ప్రజా ప్రతిభ ):

మండలములోని గ్రామాలలో స్వర్ణ గ్రామం కార్యాలయ సిబ్బంది పనివేళలు ఉదయం10:30 గంటల నుండి సాయం కాలం 5 గంటల వరకు ఖచ్చితంగా అందుబాటులో వుండి ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించాలని ఎంపీడీఓ ఏపీఆర్ కుమార్ ఆదేశించారు.మండలములోని అనికెర మఠం స్వర్ణ గ్రామం కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సంధర్భముగా ఎంపీడీఓ మాట్లాడుతూ సిబ్బంది పనివేళలో అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు.కొంతమంది సిబ్బంది వివిధ కారణాలతో గైర్హాజరు అవుతున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు.స్వర్ణగ్రామం సిబ్బంది పేరు ఫోన్ నెంబర్లు సచివాలయము బయట నోటీసు బోర్డులో ఉంచుతామని తెలిపారు.ప్రజలు దీనిని గమనించి సంభందిత సిబ్బందిని సంప్రదించాలని ఎంపీడీఓ తెలిపారు. బుధవారం సుమారు 16 మంది గైర్హాజరయ్యారని వీరికి షోకాజు నోటీసులు జారీచేశామని,సరైన కారణము లేనిచో తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్ నందు ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ డే...



వెంకటగిరి, మార్చి 11(ప్రజా ప్రతిభ ):

తిరుపతి జిల్లా వెంకటగిరి చైతన్య పాఠశాల నందు ప్రిన్సిపాల్ జానా పరంధామయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ డేను నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో కోలాహలంగా స్పోర్ట్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు.ముందుగా స్పోర్ట్స్ డే ఫ్లాగ్ ను ఆవిష్కరించి అనంతరం స్పోర్ట్స్ డే లాంప్ లైటింగ్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మరియు విద్యార్థి తల్లిదండ్రులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జానా పరంధామయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఇలాంటి చక్కటి ఆటల పోటీలు వారి భౌతిక ఎదుగుదలను పెంపొందించేలా కృషి చేస్తాయని, కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుండా చదువుతోపాటుగా, సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి ఆటలు అవసరమవుతాయని తెలిపారు. మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి, శారీరక దృఢత్వానికి, ఆటలు అనేవి ప్రత్యక్ష సాధనాలని కొనియాడారు. తదనంతరం విద్యార్థులు వివిధ రకాల ఆటల పోటీలలో పాల్గొని గెలిచిన విద్యార్థులకు మెడల్, సర్టిఫికేటు అందజేశారు. కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ ఉమామహేశ్వరి , ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ రమ్య సాయి ప్రీ ప్రైమరీ టీచర్లు స్వాతి, లక్ష్మి, మాధవి, లక్ష్మీ ప్రసన్న, ప్రియాంక, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

### - ఐసిడిఎస్ అర్బన్ సిడిపిఓ మెహబూబీ



నెల్లూరు బ్యూరో మార్చి 11(ప్రజా ప్రతిభ):

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని గూడూరు అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబీ సూచించారు. బుధవారం అర్బన్ పరిధిలోని సున్నపట్టి వీధి సింహపురి కాలేజీ అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రత వక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ మెహబూబి మాట్లాడుతూ పనికిరాని పాత వస్తువులను తొలగించాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ప్లాస్టిక్ రహిత ఇల్లు గామార్చుకోవాలని తెలిపారు. అదేవిధంగా నీటి పాత్రలు, మూతలు గరుటలు శుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని తెలిపారు. సురక్షిత ఆహార తయారీ పద్ధతులపై ప్రదర్శన ఏర్పాటు చేశారు మరుగుదొడ్లు కడిగే ప్రదేశాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హైమావతి టాటా ట్రస్ట్ , విజయ వాహిని ప్రోగ్రాం అసోసియేట్ పద్మశ్రీ , దాత ఎల్ స్వరూపరాణి, అంగన్వాడీ కార్యకర్తలు జ్యోష్ణ ,సుప్రియ, రాజేశ్వరి, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాలవ్యనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు 14 సంవత్సరాల బాలికల కు హెచ్ పి వి టీకాలు

### - బాలికలంతా టీకాలు వేసుకొని గర్భశయ క్యాన్సర్ నిరోధించండి

### -అర్బన్ హెల్త్ సెంటర్ చైర్మన్ ఎం.డి.అబ్దుల్ రహీం







నెల్లూరు బ్యూరో మార్చి 11(ప్రజా ప్రతిభ):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకం చేపట్టిన హెచ్ పి ఎ టీకాలను 9 నుండి 14 సంవత్సరాల లోపు బాలికలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా ప్రారంభించిన టీకాలు పంపిణీ కార్యక్రమం నేడు గూడూరు పట్టణం మాలవ్యనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు డాక్టర్ రోహిత్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిధిలు గా అర్బన్ హెల్త్ సెంటర్ చైర్మన్ ఎండీ. అబ్దుల్ రహీం, స్థానిక మాజీ కౌన్సిలర్స్, బిల్లు చెంచురామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ పాల్గొని హెచ్ పి ఎ టీకాలు ఎంతో విలువైనవని, వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితం గా పంపిణీ చేయడం జరుగుతుందని, 14 సంవత్సరాల బాలికలంతా ఈ టీకా వేసుకొని భవిష్యత్తు లో గర్భశయ క్యాన్సర్ నుండి రక్షణ పొందాలని సూచించారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యం కొరకు అనేక ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, మన రాష్ట్రన్ని స్వర్ణఆంధ్ర ప్రదేశ్ గానే కాక ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దేశీదుకు కృషి చేస్తున్నారన్నారు. హెచ్ పి వి టీకాల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఈ అవకాశన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ చైర్మన్ ఎండీ. అబ్దుల్ రహీం, స్థానిక మాజీ కౌన్సిలర్స్ బిల్లు చెంచురామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ రోహిత్, టీడీపీ నాయకులు చంద్రమౌళి, సురేంద్ర, ఎ ఎన్ ఎం లు, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, ఆశా వర్కర్స్, 14సంవత్సరాల బాలికలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొలోరో ఇద్దరు యువకులు మృతి



పెద్దపంజాణి మార్చి 11(ప్రజాప్రతిభ).

పెద్దపంజాణి మండలం కమ్మినాయనపల్లెకు చెందిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసులు కథనం మేరకు వివరాలు కమ్మి నయనపల్లెకి చెందిన భరత్ (20),శ్రీధర్ (22),గిరి ద్విచక్రవాహనంలో పుంగనూరు గంగజాతరకు వెళ్లారు.తిరిగి ఇంటికి వస్తుండగా సుమారు ఉదయం 1:30 రాజుపల్లి రోడ్డులోని మదానపల్లి బస్ స్టాప్ వద్ద ద్విచక్రవాహనాన్ని ఆపి మాట్లాడుతుండగా ఎదురుగాలి వస్తున్న బొలోరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే భరత్,శ్రీధర్ మృతి చెందారు.గిరి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెరుగైన చికిత్స నిమిత్తం పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.అని సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అని ఎస్సై మారెప్ప తెలిపారు.

## 15వ సంవత్సరం పెట్టిన ప్రతి ఆడబిడ్డకి ఈ వ్యాక్సిన్ తప్పని సరి

### -మట్టం శ్రావణి రెడ్డి

నెల్లూరు బ్యూరో మార్చి 11(ప్రజా ప్రతిభ):

హెచ్ పి వి వ్యాక్సిన్ (గర్భసంచి ముఖద్వార క్యాన్సర్) ని చెన్నూరు పి హెచ్ సి నందు ప్రారంభించడం జరిగింది. 15వ సంవత్సరం పెట్టిన ప్రతి ఆడబిడ్డకి ఈ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలి. 5000 రూపాయలు ఖరీదైన ఈ వ్యాక్సిన్ ను మన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తుంది.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క ఆడబిడ్డ ఉపయోగించాలని కోరుకుంటున్న...ఈ కార్యక్రమంలో ఎ ఎం సి డైరెక్టర్ మల్లి. శ్యామల , వైద్య సిబ్బంది ఎ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్ల సరఫరాపై వినియోగదారులకు విజ్ఞప్తి

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 11, (ప్రజా ప్రతిభ):**
యుద్ధ పరిస్థితుల ప్రభావంతో గృహ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల, సరఫరా నిరంతరంగా కొనసాగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆయిల్ కంపెనీలు తాత్కాలికంగా, కమర్షియల్ సిలిండర్ల సరఫరాను నిలిపివేసినట్లు వెల్లడైంది. అయితే పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే కమర్షియల్ సిలిండర్ల సరఫరా కూడా పునరుద్ధరించే అవకాశముందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. సిలిండర్ బుకింగ్ చేసిన వినియోగదారులకు రెండు నుంచి మూడు రోజులలోపే డెలివరీ అందించే విధంగా సరఫరా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో వినియోగదారులు తమ మొబైల్ కు వచ్చే ఓటీపీ సంఖ్యను తప్పనిసరిగా డెలివరీ సిబ్బందికి తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు.ఇక కేవైసీ నమోదు చేయని వినియోగదారులు డెలివరీ సిబ్బంది వద్ద లేదా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఆయిల్ కంపెనీల ఆదేశాల ప్రకారం ఓటీపీ మరియు కేవైసీ నమోదు తప్పనిసరిగా ఉండాలని, ఇవి లేకుండా సిలిండర్ డెలివరీ చేయడం సాధ్యం కాదని వినియోగదారులు గమనించాలని సూచించారు.ఇటీవల వివిధ సామాజిక మాధ్యమాల్లో గ్యాస్ సరఫరాపై వస్తున్న వార్తలను చూసి ఆందోళన చెందుతూ అవసరం లేకపోయినా సిలిండర్లు బుక్ చేసుకుంటున్న ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇలా అవసరం లేకుండా బుకింగ్ చేయడం వల్ల మాత్రమే డెలివరీ ఆలస్యం అవుతుందని, కానీ గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు.ఓటీపీ మరియు కేవైసీ నమోదు పూర్తిచేసుకున్న వినియోగదారులకు స్టాక్ అందుబాటులో ఉన్న మేరకు రెండు మూడు రోజులలోపే సిలిండర్ డెలివరీ అందజేస్తామని పొదిలి పట్టణంలోని కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజ్మెంట్ వినియోగదారులకు విజ్ఞప్తి చేసింది.



వినియోగదారులు అవసరమైనప్పుడే సిలిండర్ బుకింగ్ చేయాలని, అపోహలకు లోనవకుండా సహకరించాలని కోరారు.

## వికలాంగులకు బహుళ ప్రయోజనాలు గుర్తింపు శిబిర కార్యక్రమం




**వాకాడు మార్చి 11 ప్రజా ప్రతిభ**
తిరుపతి జిల్లా వాకాడు. తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తమ.రెడ్డి.వాకాడు: సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరం ద్వారా వికలాంగులకు బహుళ ప్రయోజనాలు ఓ నగూరుతాయని తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తమ రెడ్డి అన్నారు.బుధవారం వాకాడు లోని ఎస్ ఏ ఎల్ సి ఈ ఎఫ్ ప్రభుత్వ పాఠశాలలో వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కృత్రిమ అవయవాల( ఏ ఎల్ ఐ ఎం సి ఓ) కాన్పూర్ దివ్యాంగుల వయావృద్ధుల కొరకు సహాయ పరికరాల గుర్తింపు శిబిరం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొని వారిని ఉద్దేశించి పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి ప్రసంగించారు. పింఛన్ దరఖాస్తు చేసుకోవాలంటే వికలాంగుల గుర్తింపు సర్టిఫికెట్ అవసరం, ఆ సర్టిఫికెట్ ఈ శిబిరం ద్వారా పొందవచ్చు, ఉచితంగా పరికరాలను పొందవచ్చు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ఎన్డీఏ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే అనేక పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి,మాజీ మండల టిడిపి అధ్యక్షుడు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, తూపిలి చెరువు జల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు కొండారెడ్డి నందగోపాల్ రెడ్డి, వాకాడు ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు, చిట్టమూరు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వైద్యఅధికారి, డిప్యూటీ ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## బి. యన్. యస్ స్కూల్లో

# సైన్స్ డే సెలెబ్రేషన్స్...



**వెంకటగిరి, మార్చి 11(ప్రజా ప్రతిభ ):**
వెంకటగిరి పట్టణం కర్ణకమ్మ వీధిలోని బి. యన్. యస్ స్కూల్లో బుధవారం సైన్స్ సైన్స్ డే సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ సబ్జెక్టుకు సంబందించిన పలు నమూనాలను తయారు చేసి వాటిని ప్రదర్శనగా ఉంచడంతో పాటు, వాటి వివరాలు, ఉపయోగం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండంట్ ఫణి రాజా శంకర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు,విద్యార్థుల తల్లి దండ్రులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగొండలో ఎడ్ల పందేలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**- కందుల నారాయణ రెడ్డి**



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, మార్చి 11( ప్రజా ప్రతిభ):**
ప్రకాశం జిల్లా వెలుగొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలు అత్యంత ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. స్థానిక నాయకులు, నిర్వాహకుల ఆహ్వానం మేరకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఈ పోటీలను ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి వీరత్వానికి, పౌరుషానికి ప్రతీకగా నిలిచే ఎడ్ల పందేలు మన గ్రామీణ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. రైతన్నలకు, పశువులకు ఉన్న విడదీయలేని అనుబంధాన్ని ఇటువంటి పోటీలు ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు.ఈ పందేలలో ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుండి కూడా భారీ సంఖ్యలో మేలుజాతి ఎడ్లు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, జనసేన శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.

## పొదిలి ఆర్టిసి బస్టాండ్లో ఆహర భద్రత అధికారుల తనిఖీలు



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు,మార్చి 11 ( ప్రజా ప్రతిభ**
మార్కాపురం జిల్లా పొదిలి ఆర్టిసి బస్టాండ్లోని క్యాంటిన్ లో అపరిశుభ్రత వాతవారణంలో వంటలు చేయడాన్ని ఆక్షేపించారు, మరిగిపోయిన నూనెతో వంటలు ఏవిధంగా ప్రయాణికులకు అందిస్తారని ప్రశ్నించారు.బస్టాండ్ ఆవరణలోని టిస్టాల్ లో తనిఖీ చేశారు, నాసిరకం టిపొడి వాడుతున్నట్లు గుర్తించి వారికి నొటిసులు ఇచ్చారు.అనంతరం బస్టాండ్ పరిసర ప్రాంతాలలోని బేకరి,హొటల్స్ లో తనిఖీ నిర్వహించి పుడ్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు.ప్రజల ఆరొగ్యానికి ఇబ్బంది కలిగించే ఏవిధమైన ఆహారపదార్థాలు కల్తి జరిగిన ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని హెచ్చరించారు.వ్యాపారులు వస్తువుల గడువుతేదిని సక్రమంగా చూసుకొవాలని గడువుముగిసిన ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని హెచ్చరించారు.వినియెగదారులు వస్తువులు కొనేటప్పుడు తయారు తేది,గడువుతేది తప్పనిసరిగా చూసుకొవాలని తెలిపారు.పలువ్యాపారసంస్థలకు నొటిసులు అందించి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**- గిద్దలూరు నియోజకవర్గంలో కె.పి. నాగార్జున రెడ్డి**



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 11, (ప్రజా ప్రతిభ):**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గిద్దలూరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకుని మార్చి 12న 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నియోజకవర్గంలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా మార్కాపురం మాజీ శాసనసభ్యుడు కె.పి. నాగార్జున రెడ్డి పర్యటనను పార్టీ నాయకులు ప్రకటించారు. కార్యక్రమాల భాగంగా వివిధ పట్టణాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు అర్పించి నివాళులు అర్పించనున్నారు. అలాగే పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసే కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు అర్పించనున్నారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు బేస్తవారిపేట పట్టణం బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు అర్పించనున్నారు. తదుపరి ఉదయం 10 గంటలకు గిద్దలూరు పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించనున్నారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు గిద్దలూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసే కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పార్టీ కార్యాలయం విజ్ఞప్తి చేసింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో కార్యకర్తలు ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తున్నారు.పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ లక్ష్యాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లే దిశగా ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని నాయకులు తెలిపారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 11, (ప్రజా ప్రతిభ):**
మార్కాపురం జిల్లా, గిద్దలూరు మండల కేంద్రంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు, దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గిద్దలూరు పట్టణంలోని కొమరోలు బస్టాండ్ సమీపంలోని నరవ రోడ్డులో, దివ్య ఫ్లెక్స్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని పారిశ్రామికవేత్త నంది శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ప్రయాణికులు, రోడ్డుపై వ్యాపారం చేసే వారు, రోజువారీ పనుల కోసం బయటకు వచ్చే ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎవ్వరూ దాహంతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో దివ్య హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు లోక్కు శరత్ బాబు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన నంది శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజంలో సేవాభావంతో పనిచేసే వ్యక్తులు పెరగడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. వేసవి తీవ్రత పెరిగే ఈ రోజుల్లో తాగునీటి సౌకర్యం లేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి సమయంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని, యువత కూడా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవ చేయడం నిజమైన సేవ అని తెలిపారు.దివ్య హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు లోక్కు శరత్ బాబు మాట్లాడుతూ, వేసవి కాలంలో తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలను చూసి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, వ్యాపారులు, స్థానిక ప్రజలు ఎవరైనా వచ్చి ఉచితంగా తాగునీరు తీసుకోవచ్చని తెలిపారు. వేసవి కాలం మొత్తం ఈ చలివేంద్రం ద్వారా ప్రజలకు మంచినీటి సౌకర్యం అందించనున్నట్లు చెప్పారు.గిద్దలూరు పట్టణంలో ప్రధాన రహదారి వద్ద ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల రోజూ వందలాది మంది ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుతుందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, వ్యాపారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, రాజు, సిద్ధయ్య, కిషోర్, సంజీవిని అనాధాశ్రమం నిర్వాహకులు రాజశేఖర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన వారు చలివేంద్రం ఏర్పాటును అభినందించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు మరిన్ని చోట్ల ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## బ్రాహ్మణ పురోహిత అర్చక రిత్విక సంఘం

**- నూతన కార్యవర్గానికి ఘన సత్కారం**




**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 11, (ప్రజా ప్రతిభ):**
శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య బ్రాహ్మణ పురోహిత అర్చక రిత్విక సంఘం, నూతన కార్యవర్గ ఎన్నికలలో అధ్యక్షుడిగా రెంటచింతల మధుసూదన శర్మ, ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి అప్పనాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి స్థానికంగా ఘన సత్కారం నిర్వహించారు. సత్కార కార్యక్రమంలో సంఘ నాయకులు, బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొని నూతనంగా ఎన్నికైన నాయకులకు దుశ్యాలు వేసి, పూలమాలలతో అభినందనలు తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. బ్రాహ్మణ సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి ఒంగోలు పార్లమెంటు కన్వీనర్ మేడవరం మల్లికార్జున శర్మ, మాజీ ధర్మకర్త బొడిచర్ల అర్జున్ రావు, శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్త చక్కిలం నారాయణరావు, మురళి, ఇతర బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, బ్రాహ్మణ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేయడంలో సంఘం కీలక పాత్ర పోషించాలని సూచించారు. సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ సంఘ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.కార్యక్రమం చివరలో నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బ్రాహ్మణ సమాజం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం విస్తృత ఏర్పాట్లు

### - గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 11 (ప్రజా ప్రతిభ):



మార్కాపురం జిల్లా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని,మార్కాపురం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు, విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రేపటితో పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని, నియోజకవర్గాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మార్కాపురం పట్టణంలో కూడా ప్రత్యేక కార్యక్రమాలను, నిర్వహించేందుకు పట్టణ పార్టీ నాయకత్వం చర్యలు చేపట్టింది. మార్కాపురం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద మార్చి 12 ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులు, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించనున్నారు.అనంతరం పట్టణంలోని గడియార స్థంభం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమం కూడా చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని పెంపొందించే విధంగా, కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. వైఎస్సార్ ఆశయాలను స్మరించుకుంటూ పార్టీ శ్రేణులు ప్రజలకు, సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ స్థాపన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పార్టీ శక్తిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు భావిస్తున్నారు. మార్కాపురం పట్టణంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమానికి వచ్చే నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఐక్యతతో పనిచేయాలని, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని నాయకులు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కూడా కట్టుబడి ఉండాలని తెలిపారు. మార్కాపురం పట్టణంలో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరై విజయవంతం చేయాలని పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ సలీం పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ద్వారా పార్టీ ఆశయాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లే దిశగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర ఆదాయం తగ్గింది అప్పులు పెరిగాయి

### - మాజీ సీఎం వైస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 11 (ప్రజా ప్రతిభ):



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారుతోందని, ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ఆదాయం తగ్గి అప్పులు భారీగా పెరిగిపోయాయని మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. తాడేపల్లిలో నిర్వహించిన ప్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కాగ్ నివేదిక వెల్లడించిన వివరాలు చాలా ఆందోళనకరంగా ఉన్నాయని అన్నారు. తాను గతంలో పలుమార్లు చెప్పిన విషయాలనే కాగ్ నివేదిక స్పష్టంగా చూపించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఖర్చులు పెరుగుతున్నప్పటికీ ఆదాయం మాత్రం తగ్గిపోతున్నదని, దీని వల్ల రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు తీవ్రంగా పెరిగిపోయాయని అన్నారు. 2023--24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు రూ.2,36,486 కోట్లుగా ఉందని తెలిపారు. అదే కాలంలో రాష్ట్రానికి వచ్చిన ఆదాయం రూ.1,70,767 కోట్లుగా నమోదైందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాదిలోనే ఖర్చులు రూ.2,49,906 కోట్లకు పెరిగాయని చెప్పారు. కానీ ఆదాయం మాత్రం రూ.1,68,024 కోట్లకు పడిపోయిందన్నారు. అంటే ఖర్చులు పెరుగుతున్నా ఆదాయం తగ్గిపోవడం వల్ల ఆర్థిక పరిస్థితి మరింత కష్టంగా మారిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రెవెన్యూ లోటు రూ.60,285 కోట్లకు చేరుకుందని చెప్పారు. గతంతో పోలిస్తే ఇది దాదాపు 56 శాతం పెరిగిందన్నారు. అలాగే ద్రవ్యలోటు కూడా సుమారు 30 శాతం పెరిగిందని వివరించారు. ఈ పరిస్థితి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకర సంకేతమని అన్నారు. ప్రభుత్వం అప్పులపై ఆధారపడి ఖర్చులు నిర్వహిస్తున్నదని, ఇది భవిష్యత్తులో రాష్ట్రానికి భారంగా మారుతుందని పేర్కొన్నారు. అప్పుల విషయంలో కూడా ప్రభుత్వం పరిమితులను పాటించడం లేదని జగన్ ఆరోపించారు. అనుమతించిన పరిమితికి మించి అప్పులు తీసుకుంటున్నారని చెప్పారు. గతంలో 2014 నుంచి 2019 మధ్య కాలంలో పరిమితికి మించి రూ.29,099 కోట్ల అప్పులు తీసుకున్నారని తెలిపారు. అయితే తమ ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు పరిమితికి మించి కాకుండా రూ.12,708 కోట్ల వరకు తక్కువగానే అప్పులు తీసుకుందని చెప్పారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం మళ్లీ పరిమితులను ఉల్లంఘిస్తూ అప్పులు తీసుకుంటోందని విమర్శించారు. 2024--25 ఆర్థిక సంవత్సరంలోనే అనుమతించిన పరిమితికి మించి రూ.17,953 కోట్ల అప్పులు తీసుకున్నారని తెలిపారు. ఇక 2025--26 సంవత్సరంలో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే ప్రభుత్వం మొత్తం రూ.3.2 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. తమ ఐదేళ్ల పాలనలో తీసుకున్న మొత్తం అప్పులు రూ.3.31 లక్షల కోట్లే ఉన్నాయని చెప్పారు. అంటే తమ ఐదేళ్లలో తీసుకున్న అప్పులకు సమానంగా ఇప్పుడు కేవలం రెండేళ్లలోనే అప్పులు తెచ్చారని విమర్శించారు. రాష్ట్ర ఖజానా పరిస్థితి కూడా ఆందోళనకరంగా మారిందన్నారు. ఒకప్పుడు రాష్ట్ర ఖజానాలో కనీస నగదు నిల్వలు ఉండేవని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందన్నారు. 2024--25 సంవత్సరంలో మొత్తం 365 రోజుల్లో కేవలం 8 రోజులు మాత్రమే కనీస నగదు నిల్వలు ఉన్నాయని తెలిపారు. మిగతా 357 రోజులు ఖజానాలో కనీస నగదు నిల్వలు కూడా లేకుండా పోయాయని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఎంత దయనీయ స్థితిలో ఉందో చూపిస్తోందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు కూడా సరైన విధంగా రావడం లేదని జగన్ ఆరోపించారు.రాష్ట్రంలో విస్తృతంగా అవినీతి జరుగుతుండటంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం తగ్గిపోతుందని అన్నారు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లెటరైట్, గ్రానైట్, మద్యం, భూముల వ్యవహారాల్లో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోందని విమర్శించారు. ఈ దోపిడీ వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతుందని పేర్కొన్నారు. విశాఖపట్నంలో విలువైన ప్రభుత్వ భూముల విషయంలో కూడా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. దాదాపు రూ.5 వేల కోట్ల విలువ చేసే 54 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. భూమిని పొక్లెయిన్లతో సమం చేసి ప్రభుత్వం పెట్టిన బోర్డులను కూడా తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఆస్తులను రక్షించాల్సిన వారు తామే దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. బడ్జెట్ లెక్కల్లో కూడా తేడాలు ఉన్నాయని జగన్ ఆరోపించారు.ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం 2024--25లో రూ.60,485 కోట్ల అప్పులు తీసుకున్నట్లు చెప్పిందన్నారు. అయితే కాగ్ నివేదిక ప్రకారం అదే సంవత్సరంలో రూ.81,071 కోట్ల అప్పులు తీసుకున్నట్లు తేలిందన్నారు. అంటే దాదాపు రూ....అప్పులను తక్కువగా చూపించారని విమర్శించారు.ప్రభుత్వానికి చెందిన అనేక సంస్థలు ప్రభుత్వ హామీతో భారీగా అప్పులు తీసుకుంటున్నాయని చెప్పారు. వీటిని బడ్జెట్ వెలుపల అప్పులు అని పేర్కొనాల్సి ఉంటుందని అన్నారు. కానీ ప్రభుత్వం వాటి వివరాలను వెల్లడించకుండా దాటవేస్తోందని విమర్శించారు. అసెంబ్లీలో కూడా ఈ విషయంపై ప్రశ్నించినప్పుడు సరైన సమాధానాలు ఇవ్వలేదన్నారు.సంక్షేమ పథకాల అమలు విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని జగన్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఆడబిడ్డ నిధి, పింఛన్ల పెంపు వంటి పథకాలపై అసెంబ్లీలో స్పష్టత ఇవ్వలేదని చెప్పారు. ప్రభుత్వం భారీగా పింఛన్లు కట్ చేసిందని ఆరోపించారు. మొత్తం 5,64,709 పింఛన్లు నిలిపివేశారని చెప్పారు. ప్రతి నెలా 25 వేలకుపైగా పింఛన్లు కట్ చేస్తున్నారని తెలిపారు. కొత్తగా ఒక్కరికీ కూడా పింఛన్ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం వద్ద లక్షల సంఖ్యలో పింఛన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై అనేక పరిమితులు విధించారని చెప్పారు. 16 రకాల బస్సు సర్వీసులు ఉండగా కేవలం 5 రకాలకే ఈ సౌకర్యాన్ని పరిమితం చేశారని విమర్శించారు. అలాగే దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి మొదటి ఏడాది ఒక్క సిలిండర్ మాత్రమే ఇచ్చారని అన్నారు. మిగిలిన రెండు సిలిండర్ల డబ్బులు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. రైతుల పరిస్థితి కూడా అత్యంత దారుణంగా మారిందన్నారు. రైతు భరోసా కింద ఇవ్వాల్సిన సాయాన్ని పూర్తిగా ఇవ్వడం లేదని విమర్శించారు. రెండు సంవత్సరాలకు రూ.40 వేల వరకు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.10 వేలే ఇచ్చారని పేర్కొన్నారు. సుమారు 7 లక్షల మంది రైతులను ఈ పథకం నుంచి దూరం చేశారని అన్నారు. కౌలు రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. పంటలకు కనీస మద్దతు ధర కూడా అందడం లేదన్నారు. ఇటీవల మిర్చి ధరలు భారీగా పడిపోయాయని తెలిపారు. నెల రోజుల క్రితం క్వింటా మిర్చి రూ.26 వేల వరకు ఉండగా ప్రస్తుతం రూ.18 వేలకే పడిపోయిందన్నారు. శనగకు కనీస మద్దతు ధర రూ.5,875 ఉండగా రైతులు రూ.5 వేల లోపే అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మొక్కజొన్నకు కనీస మద్దతు ధర రూ.2,400 ఉండగా రైతులకు రూ.1,400 నుంచి రూ.1,500 మాత్రమే వస్తోందని చెప్పారు.మొక్కజొన్న రైతులు మాత్రమే రూ.3,500 కోట్ల వరకు నష్టపోతున్నారని అన్నారు. అరటి పంట పరిస్థితి కూడా దారుణంగా మారిందన్నారు.ఒకప్పుడు టన్ను అరటి రూ.30 వేల వరకు అమ్ముడయ్యేదని, ఇప్పుడు టన్ను రూ.5 వేలకే పడిపోయిందన్నారు.రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభంపై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రైతుల సమస్యలపై చర్చించకుండా కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. రైతులు, రైతు కూలీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆ కుటుంబాలకు పరిహారం ఇవ్వడంలో కూడా ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి అనే పేరుతో ప్రచారం మాత్రమే జరుగుతోందని, వాస్తవానికి ప్రజలకు ప్రయోజనం కలిగే చర్యలు కనిపించడం లేదని జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం చెప్పే మాటలకు, వాస్తవ పరిస్థితులకు మధ్య చాలా తేడా ఉందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.

# మన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 11 (ప్రజా ప్రతిభ):




మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం పట్టణంలో ఏర్పాటైన మన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలు బుధవారం పట్టణంలోని, ఆర్ అండ్ బి బంగ్లాలో నిర్వహించారు. పట్టణంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ ప్రెస్ క్లబ్ కు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. కార్యక్రమం ప్రారంభానికి ముందు సీనియర్ ప్రజాశక్తి పాత్రికేయుడు దివంగత డా వలిసాహెబ్ జ్ఞాపకార్థం జర్నలిస్టులు మౌనం పాటించారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ఆయన అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వాన్ని ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు.ఆ తరువాత నూతన కార్యవర్గ నిర్మాణం చేపట్టారు. అధ్యక్షుడిగా పఠాన్ రసూల్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పలపాటి చిన్న యేసేబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ గౌరవ అధ్యక్షులుగా షేక్ మాబువలి, సింగారెడ్డి సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా షేక్ బాజీ, నారు వెంకట నారాయణరెడ్డి, మందా ఆదాం ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా రామవత్ శంకర్ నాయక్, డోలు శ్రీకాంత్, తప్పెట్ల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.సహాయ కార్యదర్శులుగా గర్నేపూడి కోటేష్, సోమేసుల వీరభద్ర, గుంటి రాము ఎన్నికయ్యారు.క్రమశిక్షణ సంఘం సభ్యులుగా చింతగుంట్ల మల్లికార్జున, సిద్దేల నాగేష్, కంచి బాలసుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. మీడియా ఇంచార్జ్ గా ఆవుల ఏసుబాబు బాధ్యతలు స్వీకరించారు.కార్యవర్గ సభ్యులుగా షేక్ రవూఫ్, తంగిరాల మధుసూధన రెడ్డి, దగ్గుల శివకృష్ణ రెడ్డి, షేక్ రషీద్, దూళ్ళ బాలు, షేక్ నాసర్ వలి, ఆలేటి అనీల్ కుమార్, మారపాకుల చిన్న ఆంజనేయులు ఎన్నికయ్యారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులు అందరూ ఏకగ్రీవంగా ఈ కమిటీని ఆమోదించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ యర్రగొండపాలెం ప్రాంత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు, వృత్తి భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.జర్నలిస్టుల ఐక్యత, వృత్తి పరిరక్షణకు ఈ ప్రెస్ క్లబ్ వేదికగా పనిచేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడతామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేసి దాహార్తి తీర్చిన నంది యూత్





ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 11, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో దాహార్తితో ఇబ్బందులు పడుతున్న, ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో, మార్కాపురం పట్టణంలోని కొండపల్లి రోడ్డులో నంది యూత్ ఆధ్వర్యంలో, చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ద్వారా రోజూ వందలాది మంది ప్రయాణికులు, కూలీలు, స్థానిక ప్రజలు చల్లని తాగునీరు తాగుతూ ఉపశమనం పొందుతున్నారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందించడం ఒక మంచి సేవా కార్యక్రమమని నంది యూత్ సభ్యులు తెలిపారు. పట్టణంలోని రద్దీ ప్రాంతమైన కొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన, ఈ చలివేంద్రం ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడం తమ, బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ చలివేంద్రానికి నీటి దాతగా గోగులమూడి వెంకటేశ్వర రెడ్డి సహకరించారు. చలివేంద్రం నిర్వహణకు అవసరమైన నీటిని అందిస్తూ సేవాభావంతో ముందుకు వచ్చిన ఆయనకు నంది యూత్ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు కూడా సహకరించాలని వారు కోరారు. వేసవి కాలంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్న నంది యూత్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నంది యూత్ సభ్యులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# దళితుల శ్మశానవాటికకు అడ్డు పడుతున్న అగ్రవర్గాలు



యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మార్చి11,(ప్రజా ప్రతిభ).

మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలం అమాని గుడిపాడు లో షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన స్మశాన వాటికకు అగ్రవర్ణాలు అడ్డుపడుతున్నారని అమాని గుడిపాడు దళిత వర్గాల ప్రజలు ఎస్సీ కమిషన్ నుఆశ్రయించారు. శ్మశానవాటికలకు వెళ్లే రహదారులను కొందరు అడ్డుకోవడం లేదా ఆ స్థలంపై తమ హక్కు ఉందని చెప్పడం వల్ల అంత్యక్రియలు నిర్వహించడంలో సమస్యలు ఏర్పడుతున్నాయని స్థానిక దళితులు ఆరోపిస్తున్నారు.ఈ సమస్యపై అమాని గుడిపాడులో తరచుగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. వివక్ష చూపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యర్రగొండపాలెం ఎస్సీ కమిషన్ సభ్యులు పాకనటిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ తరుణం లో కమిషన్ సభ్యులు డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్ , డాక్టర్ శ్రీపతి బాబు గుడిపాడులోని స్మశాన వాటికను పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆరె రమణకు నివాళులు, కేపీ కొండారెడ్డి

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 11,(ప్రజా ప్రతిభ ):



మార్కాపురం పట్టణంలోని వడ్డె బజార్‌లో, ఆరె రమణ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐడీసీ మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ శాసనసభ్యుడు పెద్దాయన కె.పి కొండారెడ్డి.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా కేపీ కొండారెడ్డి మాట్లాడుతూ, ఆరె రమణ మృదుస్వభావి అని, అందరితో స్నేహపూర్వకంగా మెలిగే వ్యక్తి అని గుర్తు చేసుకు న్నారు. సమాజంలో మంచి పేరు సంపాదించుకున్న రమణ ఆకస్మిక మరణం స్థానికులను తీవ్ర విషాదంలో ముంచిందన్నారు. ఆయన లేని లోటు కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా పరిచయస్తులకు కూడా తీరని నష్టమని పేర్కొన్నారు. భౌతిక కాయానికి పూలమాల వేసి మౌనంగా నివాళులు అర్పించిన, తరువాత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. రమణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్నేహితులు, బంధువులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆరె రమణకు నివాళులు అర్పించారు. ఆయన సేవలను, స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. వడ్డె బజార్ పరిసర ప్రాంతాల్లో విషాద వాతావరణం నెలకొంది.

ప్రజా ప్రతిభ
https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
గురువారం
12 మార్చి 2026


## …ర్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధికారప్రతినిధి తాటిపత్రి చంద్రశేఖర్



యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మార్చి 11,(ప్రజా ప్రతిభ).

కాకినాడలో నిర్వహించిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్.సి విభాగ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎస్.సి విభాగాన్ని మరింత బలోపేతం చేయడం, పార్టీ సిద్ధాంతాలు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ, జగన్మోహనరెడ్డి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎస్.సి సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరవేయాలని సూచించారు. అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2029 లో పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపారు. ఎస్సీ ల పై చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ కార్పొరేషన్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్రస్థాయి నాయకులు, ఎస్.సి విభాగ నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ డబ్బులు రైతు ఖాతాలో జమ


**- వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు**




మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, మార్చి 11 ( ప్రజా ప్రతిభ)

ఈనెల 13వ తేదీన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ డబ్బులు డైరెక్టుగా రైతులు ఖాతాలో వేస్తారని తెలియజేశారు. అదేవిధంగా మన మండలంలో 8902 అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ అర్హత కలిగిన రైతులకు గాను 1.78 కోట్లు రూపాయలు మన మండల రైతులు ఖాతాలో ఆరోజు సాయంత్రం జమ కావడం జరుగుతుంది .అదేవిధంగా ఇంకా ఎవరైనా ఫార్మర్ విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ చేపించుకున్నట్లయితే తొందరగా రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని తెలియజేయడమైనది. అదేవిధంగా మండలంలో కందులు కొనుగోలు కేంద్రంలో కందులు కొనుగోలు చేయాలంటే కచ్చితంగా రైతు రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి కాబట్టి ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది.

## కారు, ఆటో ఢీ.. డ్రైవర్కు తీవ్ర గాయాలు





ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 11,(ప్రజా ప్రతిభ):


మార్కాపురం జిల్లా, తర్లుపాడు మండలంలో కారు, ఆటో ఢీకొన్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన డ్రైవర్ను సమీప వైద్యశాలకు తరలించారు. తర్లుపాడు నుంచి మార్కాపురం వెళ్లే ప్రధాన రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. మార్కాపురం వైపు నుంచి వస్తున్న కారు, తర్లుపాడు నుంచి మార్కాపురం వైపు వెళ్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఢీకొన్న తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆటో అదుపు తప్పి రోడ్డుపక్కకు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ప్రమాదం జరిగే సమయంలో ఆటోలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. ఆటోలో ప్రయాణికులు ఉన్నట్లయితే ప్రాణనష్టం జరిగే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని గాయపడిన డ్రైవర్ను బయటకు తీసి ప్రాథమిక చికిత్స కోసం స్థానిక వైద్యశాలకు తరలించారు. డ్రైవర్కు చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి వేగమే ప్రధాన కారణమై ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై తరచుగా వాహనాలు వేగంగా ప్రయాణించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై వివరాలు సేకరించారు. ఈ రహదారిపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచిస్తున్నారు. వేగాన్ని నియంత్రించి నిబంధనలు పాటిస్తే ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### కిట్స్‌లో ఘనంగా,ఐదు రోజుల

# జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ శిక్షణ

**-భవిష్యత్ సాంకేతికతపై విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన.**

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 11,(ప్రజా ప్రతిభ ):



మార్కాపురం పట్టణంలోని, కృష్ణచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో, కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో, నిర్వహించిన ఐదు రోజుల జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో, ఏస్ లైన్ టెక్ సొల్యూషన్స్ సంస్థ సాంకేతిక సహకారంతో నిర్వహించిన, ఈ శిక్షణకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది.భవిష్యత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తృతంగా వినియోగంలోకి వస్తోందని తెలిపారు. సాంకేతిక రంగంలో జరిగే వేగవంతమైన మార్పులకు అనుగుణంగా విద్యార్థులు, తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని అన్నారు. భవిష్యత్‌లో ప్రతి రంగంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషించబోతుందని, అందుకే విద్యార్థులు ఈ సాంకేతికతపై లోతైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కేవలం సాంకేతికతను వినియోగించడం మాత్రమే కాకుండా, సృజనాత్మకంగా ఉపయోగించి కొత్త పరిష్కారాలను అందించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం విద్య, పరిశ్రమ, వ్యాపారం, వైద్య రంగాలు సహా అనేక విభాగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం విస్తృతంగా పెరుగుతోందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంపొందించుకుని తమ భవిష్యత్‌ను బలోపేతం చేసుకోవాలని చెప్పారు. చాట్ జిపిటి వంటి సాధనాలను సరైన విధంగా ఉపయోగిస్తే సంక్లిష్ట సమస్యలకు కూడా వేగంగా పరిష్కారాలను కనుగొనవచ్చని తెలిపారు. ఈ ఐదు రోజుల శిక్షణలో విద్యార్థులకు జనరేటివ్ ఏఐ పరిచయం, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ పద్ధతులు, కోడింగ్ ప్రక్రియలో ఏఐ వినియోగం, డేటా విశ్లేషణ, కంటెంట్ సృష్టి వంటి అనేక అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ముఖ్యంగా ప్రాంప్ట్ ఇంజనీరింగ్ ద్వారా ఏఐ నమూనాల నుంచి సరైన సమాచారాన్ని పొందే విధానాలను వివరించారు. సరైన ప్రశ్నలను రూపొందించడం ద్వారా ఏఐ వ్యవస్థల నుండి అత్యంత ఖచ్చితమైన ఫలితాలను పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన ప్రాయోగిక తరగతుల్లో విద్యార్థులు స్వయంగా ఏఐ సాధనాలను ఉపయోగించి వివిధ ప్రాజెక్టులను రూపొందించారు. శిక్షకురాలు బి. తేజ శ్రీ మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రత్యక్షంగా పని చేసి అనుభవాన్ని సంపాదించారు. ఏఐ ఆధారిత అప్లికేషన్లు ఎలా రూపొందించాలి, సమస్యలను ఎలా విశ్లేషించాలి, కోడింగ్ ప్రక్రియను ఎలా వేగవంతం చేయాలి అనే అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్, ఈసీఈ విభాగాధిపతి ఏ. రంగనాయకులు మాట్లాడుతూ, భవిష్యత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానం ప్రతి ఇంజనీర్‌కు అవసరమవుతుందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడం విద్యాసంస్థల బాధ్యతగా మారిందని చెప్పారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందిస్తాయని, సాంకేతిక పరిజ్ఞానంపై విశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఏఐఎంఎల్ విభాగాధిపతి పి. రవి కుమార్ మాట్లాడుతూ, కోడింగ్ అభివృద్ధిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు.విద్యార్థులు ఏఐ సహాయంతో ప్రోగ్రామింగ్ ప్రక్రియను సులభతరం చేసుకోవచ్చని తెలిపారు. కొత్త ఆలోచనలను అమలు చేయడంలో ఏఐ వ్యవస్థలు ఎంతగానో సహాయపడతాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ స్పాక్ రమణారెడ్డి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించిన విద్యార్థులకు దేశ విదేశాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ రంగంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా, విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు కేవలం సిద్ధాంతానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రాయోగికంగా కూడా అనుభవాన్ని పొందారు. ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంపొందించుకోవడంలో ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, వివిధ విభాగాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణ ముగింపు సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.భవిష్యత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో మరింతగా ముందుకు సాగేందుకు ఈ శిక్షణ తమకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.

# కుష్టు వ్యాధిపై భయపడాల్సిన పనిలేదు

**అవగాహనతోనే పూర్తిగా నివారణ, డిపిఎంఓ శ్రీనివాసరావు.**

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 11, (ప్రజా ప్రతిభ):



మార్కాపురం మండలం, మాల్యవంతునిపాడు గ్రామం, గ్రామ సచివాలయం వద్ద కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఈ వ్యాధిపై సరైన అవగాహన కల్పించి అపోహలను తొలగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిపిఎంఓ శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి గురించి ప్రజల్లో ఉన్న భయాలు, అపోహలు పూర్తిగా తప్పని తెలిపారు. ఈ వ్యాధిని సమయానికి గుర్తించి తగిన చికిత్స పొందితే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రజలు భయపడకుండా ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధి అనేది మైకోబాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వల్ల కలిగే దీర్ఘకాలిక అంటువ్యాధి అని వివరించారు. ఈ వ్యాధి ప్రధానంగా చర్మం, నరాలు, కళ్ళు, శ్వాసనాళాలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. అయితే ఈ వ్యాధి తాకడం వల్ల వెంటనే వ్యాపించదని, సాధారణంగా రోజువారీ సంబంధాల ద్వారా ఇతరులకు సులభంగా సంక్రమించదని చెప్పారు. చికిత్స తీసుకోని రోగులతో చాలా కాలం పాటు సన్నిహితంగా ఉండే పరిస్థితుల్లో మాత్రమే ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుందని వివరించారు.అందువల్ల ప్రజలు భయపడకుండా అవగాహనతో ముందుకు రావాలని సూచించారు.ప్రభుత్వం కుష్టు వ్యాధి చికిత్స కోసం ఉచితంగా మల్టీ డ్రగ్ థెరపీ మందులు అందిస్తున్నదని తెలిపారు. ఈ చికిత్సను వైద్యుల సూచనల మేరకు ఆరు నెలల నుండి పన్నెండు నెలల వరకు క్రమం తప్పకుండా వాడితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. చికిత్సను మధ్యలో ఆపకుండా పూర్తిగా తీసుకోవడం ఎంతో ముఖ్యమని సూచించారు. కుష్టు వ్యాధి లక్షణాల గురించి కూడా గ్రామ ప్రజలకు వివరించారు. చర్మంపై రంగు మారిన మచ్చలు కనిపించడం, చర్మం గట్టిపడటం, ఆ భాగంలో స్పర్శ శక్తి తగ్గిపోవడం, చేతులు కాళ్లలో తిమ్మిర్లు రావడం, కండరాల బలహీనత, ముక్కులో బిగుసుకుపోయిన భావన వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే శారీరక వైకల్యాన్ని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ఆలస్యమైతే నరాలకు నష్టం కలిగి చేతులు, కాళ్లలో వైకల్యం వచ్చే ప్రమాదం ఉంటుందని వివరించారు. కుష్టు వ్యాధి శాపం వల్లనో, దెయ్యం పట్టినట్లుగానో లేదా తాకడం వల్లనో రాదని తెలిపారు. ఇది ఒక సాధారణ సంక్రమణ వ్యాధి మాత్రమేనని ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాధిగ్రస్తులను దూరంగా పెట్టడం, చులకనగా చూడడం సరైంది కాదని చెప్పారు. హెచ్ వి రూత్ మేరీ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను సమాజం చులకనగా చూడకుండా మానవత దృక్పథంతో చూడాలని కోరారు. వారికి అవసరమైన సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజం సహకరిస్తే ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు.గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వారిని గుర్తించి వెంటనే పరీక్షలు చేయించి చికిత్స అందిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్స విధానం గురించి వివరంగా తెలియజేశారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శివకుమారి, ఎంఎల్హెచ్పి శ్రావణి, ఆశా కార్యకర్తలు లింగమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వినిపించారు. కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో కుష్టు వ్యాధిపై అవగాహన పెంపొందించారు.

# రేపే వైస్సార్సీపీ పార్టీ పండుగ

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవానికి భారీ ఏర్పాట్లు**

**గ్రామం నుంచి నగరం వరకు జెండా ఎగురవేతలు, మహానేతకు నివాళులు**

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 11 (ప్రజా ప్రతిభ):



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు విస్తృత సన్నాహాలు చేపట్టాయి. మార్చి 12న పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామాలు, మండలాలు, పట్టణాలు, నగరాల్లో పండుగ వాతావరణం నెలకొనబోతోంది. పార్టీ జెండా ఎగురవేతలు, మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసి మహానేతకు నివాళులు అర్పించాలని సూచించారు. అలాగే ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకత్వం ఆదేశాలు జారీ చేసింది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 2011 మార్చి 12న ప్రారంభమైంది. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో వైయస్ జగన్మోహనరెడ్డి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. అప్పటి నుంచి పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ రాష్ట్ర రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగింది. పార్టీ ఆవిర్భావం జరిగిన కొద్ది కాలంలోనే ఉపఎన్నికల్లో విశేష విజయాలు సాధించడం ద్వారా రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షించింది. ఈ యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా అపూర్వమైన ప్రజా స్పందన లభించింది.ఈ ప్రజా మద్దతు 2019 సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయంగా మారింది. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. తరువాత ఐదేళ్లపాటు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా వేలాది పాఠశాలలు కొత్త రూపాన్ని సంతరించుకున్నాయి. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లు, ఇతర అవసరమైన సామగ్రి సమయానికి అందించడంతో పాటు విద్యా ప్రమాణాలను పెంచే చర్యలు తీసుకున్నారు.గ్రామాల్లో రైతులకు సేవలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోలు వంటి సేవలు ఒకే చోట అందించేలా చర్యలు తీసుకున్నారు.రైతులకు పంట బీమా, సున్నా వడ్డీ రుణాలు, పంట నష్టపరిహారం వంటి పథకాలు అమలు చేయడం ద్వారా వ్యవసాయ రంగానికి బలం చేకూర్చారు.గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు దగ్గర చేశారు. వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడాయి. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా వ్యవస్థను అభివృద్ధి చేశారు.ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి ముంగిటకే చేరేలా వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేయడం ప్రత్యేకంగా నిలిచింది. వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు ఇంటి వద్దకే అందించబడుతున్నాయి. రేషన్ సరుకులను కూడా ఇంటి ముంగిటకే చేరే విధంగా చర్యలు తీసుకున్నారు.వైద్య రంగంలో గ్రామ, పట్టణ హెల్త్ క్లినిక్ ల ఏర్పాటు ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలు విస్తరించాయి.సామాజిక న్యాయం దిశగా కూడా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వెనుకబడిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజకీయ, పరిపాలనా రంగాల్లో పెద్దపీట వేశారు. మహిళలకు నామినేటెడ్ పదవులు, ఒప్పందాల్లో యాభై శాతం అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టారు.లక్షలాది పేద కుటుంబాలకు గృహ స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టారు. మహిళలకు గృహ హక్కులు కల్పించడం ద్వారా సామాజికంగా వారికి స్థిరమైన స్థానం కల్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు అమలు చేశారు.పరిశ్రమలు, ఐటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకున్నారు. విశాఖపట్నం కేంద్రంగా అనేక ఐటి సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయి. పెట్టుబడిదారుల సమావేశాల ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడానికి ప్రయత్నాలు చేశారు.ఇదిలా ఉండగా ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనలో గతంలో ప్రారంభించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని పార్టీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. సంక్షేమ పథకాల అమలు తగ్గడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శిస్తున్నారు.ఈ నేపథ్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు సిద్ధమయ్యాయి. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో పార్టీ జెండా ఎగురవేసి మహానేతకు నివాళులు అర్పించాలని నిర్ణయించారు. ప్రకాశం జిల్లాలో కూడా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. మండల కేంద్రాలు, గ్రామాల్లో జెండా ఎగురవేతలు, సమావేశాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.మహానేత ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులు సంకల్పం వ్యక్తం చేస్తున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రజా ప్రతిభ
Sports | Business

## స్వల్పంగా తగ్గిన పసిడి, వెండి ధరలు

**లాభాల స్వీకరణకు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు**

**దిగివస్తున్న ముడిచమురు ధరలతో తగ్గిన ద్రవ్యోల్బణ భయాలు**



**న్యూఢిల్లీ:** మంగళవారం భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు బుధవారం కాస్త దిగొచ్చాయి. అంతర్జాతీయంగా ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో బులియన్ మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిన్నటి సెషన్‌లో దాదాపు 2 శాతం పెరిగిన పసిడి, 4 శాతం దూసుకెళ్లిన వెండి నేడు స్వల్పంగా తగ్గాయి.

బుధవారం ఉదయం 11:15 గంటల సమయంలో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఏప్రిల్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.52శాతం నష్టపోయి 10 గ్రాములకు రూ. 1,62,452 వద్ద ట్రేడ్ అయింది. అలాగే, మే సిల్వర్ ఫ్యూచర్స్ 1.69 శాతం క్షీణించి కిలోకు రూ. 2,73,150 వద్దకు చేరింది. ఇక, అమెరికా డాలర్ బలహీనపడటం, కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పసిడి పతనాన్ని కొంతవరకు అడ్డుకున్నాయి. యూఎస్ డాలర్ ఇండెక్స్ 0.07 శాతం తగ్గి 98.75 వద్ద ఉంది. డాలర్ బలహీనపడితే ఇతర కరెన్సీలు కలిగిన వారికి బంగారం కొనుగోలు చౌకగా మారుతుంది.

మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్ల దిగువకు పడిపోవడం కూడా పసిడిపై ప్రభావం చూపింది. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ భారీ స్థాయిలో అత్యవసర నిల్వలను విడుదల చేయాలని ప్రతిపాదించడంతో చమురు ధరలు గత నాలుగు సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజులో 11 శాతం పతనమయ్యాయి. చమురు ధరలు తగ్గడంతో ద్రవ్యోల్బణ భయాలు చల్లారాయి. దీంతో ద్రవ్యోల్బణానికి విరుగుడుగా భావించే బంగారానికి డిమాండ్ కొంత తగ్గింది.


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధంపై చేస్తున్న గందరగోళ ప్రకటనలు, మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై తీవ్ర వైమానిక దాడులు చేయడం వంటి పరిణామాలు మార్కెట్‌లో అనిశ్చితిని పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు ప్రస్తుతం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం వెలువడనున్న అమెరికా వ్యక్తిగత వినియోగ వ్యయాల సూచీపై మార్కెట్ వర్గాలు దృష్టి సారించాయి. ఈ గణాంకాలు ద్రవ్యోల్బణం పోకడను, ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నిర్ణయాన్ని ప్రభావితం చేయనున్నాయి.

## గ్యాస్ కష్టాలు.. కట్టెల పొయ్యిపై కష్టపడుతున్న 'పిస్తా హౌస్'!

**కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల పంపిణీపై కేంద్రం ఆంక్షలు**

**హోటళ్లు, రెస్టారెంట్లకు తగ్గిన గ్యాస్ సరఫరా**

**రంజాన్ నెల నేపథ్యంలో 'భట్టీ'లపై హలీం తయారీ**



**న్యూఢిల్లీ:** నగరంలోని హోటళ్లలో ప్రస్తుతం ఎల్పీజీ కొరత ఏర్పడింది. గల్ఫ్ సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా చమురు సరఫరా దెబ్బతినడంతో కేంద్రం కమర్షియల్ సిలిండర్ల సరఫరాపై ఆంక్షలు విధించింది. దీనివల్ల నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు గ్యాస్ దొరకక అల్లాడుతున్నాయి. రంజాన్ మాసం కావడంతో హైదరాబాద్‌కే ప్రత్యేకమైన 'హలీం' మెనూ నుంచి తొలగించకుండా ఉండేందుకు ప్రముఖ రెస్టారెంట్ 'పిస్తా హౌస్' సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది.

గ్యాస్ సిలిండర్ల కొరతను అధిగమించేందుకు పిస్తా హౌస్ యాజమాన్యం తమ వంటశాలల్లో మళ్ళీ పాత కాలపు పద్ధతిలో కట్టెల పొయ్యిలను రంగంలోకి దించింది. అత్యాధునిక గ్యాస్ స్టౌల స్థానంలో పెద్ద పెద్ద కట్టె మోపులతో 'భట్టీ'లను ఏర్పాటు చేసి, హలీం మరియు ఇతర వంటకాలను సిద్ధం చేస్తోంది. గ్యాస్ లేదనే నెపంతో కస్టమర్లను నిరాశపరచకూడదని, సంప్రదాయ పద్ధతిలో కట్టెలపై వండటం వల్ల హలీం రుచి మరింత పెరుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. హోటల్ ఆవరణలో కట్టెల పొయ్యిలపై హలీం హండీలు ఉడుకుతున్న దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

గ్యాస్ కొరత ముంచుకొస్తున్నా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ అయిన హలీం రుచిని నగరవాసులకు అందించాలనే పట్టుదలతో పిస్తా హౌస్ వంటి సంస్థలు ఇలా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాయి. సిలిండర్ల కొరత నేపథ్యంలో హలీం తయారీ వ్యయం పెరిగినప్పటికీ, నాణ్యతలో మాత్రం రాజీ పడబోమని యాజమాన్యం స్పష్టం చేస్తోంది. మొత్తానికి గ్యాస్ కష్టాలను అధిగమిస్తూ కట్టెల పొయ్యిల సాక్షిగా హైదరాబాద్ హలీం రుచుల పరిమళాలు కొనసాగనున్నాయి.

## వార్.. మార్కెట్లు మళ్లీ బేజార్

**సెన్సెక్స్ 1300 పాయింట్లు డౌన్**



**ముంబై:** దేశీయ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు, ఇరాన్ యుద్ధం ద్రవ్యోల్బణం, వృద్ధిపైన ప్రభావం చూపుతుందన్న ఆందోళనలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దాంతో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర పతనమైంది. నిఫ్టీ 23,900 దిగువన ముగిసింది.

ఉదయం సెన్సెక్స్ స్తబ్దుగా 78,238 వద్ద ప్రారంభమైంది (క్రితం ముగింపు 78,205). ఒక దశలో 78,324 గరిష్ఠానికి చేరింది. తర్వాత సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 1342 పాయింట్ల మేర కుంగి..76,863 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 394 పాయింట్లు క్షీణించి, 23,866 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 19 పైసలు పడిపోయి 92.04గా ఉంది.

నిఫ్టీ సూచీలో జియో ఫైనాన్షియల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా, కోల్ ఇండియా, ఎన్‌టీపీసీ షేర్లు రాణించాయి. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ , బజాజ్ ఫిన్‌సర్వ్, ఎం అండ్ ఎం, ఐషర్ మోటార్స్ స్టాక్స్ నష్టపోయాయి. పశ్చిమాసియాలో యుద్ధం ముగింపుపై స్పష్టత లేకపోవడం, చమురు ధరల్లో అస్థిరతలు, విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగడం నష్టాలకు దారితీశాయి.

# కింగ్ ఈజ్ బ్యాక్..

**ఐపీఎల్ కోసం యూకేలో కోహ్లీ సాధన**

**ఐపీఎల్ 2026 కోసం ప్రాక్టీస్ ప్రారంభించిన విరాట్ కోహ్లీ**

**యూకేలో నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న వీడియోను పంచుకున్న స్టార్ ప్లేయర్**

**గతేడాది ఆర్సీబీకి తొలి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించిన కోహ్లీ**

**ఆర్సీబీతో 18 ఏళ్ల అనుబంధం పూర్తి.. 19వ సీజన్‌కు సిద్ధం**





**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దిగ్గజ ఆటగాడు విరాట్ కోహ్లీ అప్పుడే రాబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ కోసం తన కసరత్తులు ప్రారంభించాడు. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 19వ ఎడిషన్ కోసం సిద్ధమవుతూ, నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఇందుకు సంబంధించిన ఒక వీడియోను అభిమానులతో పంచుకున్నాడు.

ప్రస్తుతం యూకేలో ఉన్న కోహ్లీ, ఇండోర్ నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. ఈ వీడియోలో కోహ్లీ తనదైన శైలిలో పవర్‌ఫుల్ షాట్లతో అలరించాడు. అతను పూర్తి ఫామ్‌లో ఉన్నట్లు కనిపించాడు. ఈ పోస్ట్‌కు "ఐపీఎల్ 2026" అని క్యాప్షన్ జోడించి, పక్కన ఒక ఇసుక గడియారం ఎమోజీని జత చేశాడు. దీంతో రాబోయే సీజన్‌పై అతను ఎంత సీరియస్‌గా ఉన్నాడో అర్థమవుతోంది.

కోహ్లీ వీడియోను ఆర్సీబీ ఫ్రాంచైజీ కూడా తమ అధికారిక ఖాతాలో పంచుకుంది. "రన్ మెషిన్ చక్కగా ఆయిల్ వేసినట్లు కనిపిస్తోంది. ఐపీఎల్ 2026ను ఇప్పుడే మొదలుపెడదాం" అని వ్యాఖ్యానించింది. అంతకుముందు ఆర్సీబీతో కోహ్లీకి ఉన్న 18 ఏళ్ల అనుబంధాన్ని పురస్కరించుకుని ఫ్రాంచైజీ ఒక ప్రత్యేక పోస్ట్ చేసింది. "19 సీజన్లు, ఒకే జట్టు, ఒకే లెజెండరీ పేరు. 2008లో ఒక యువ ఆటగాడిగా వచ్చి, ఇప్పుడు ఫ్రాంచైజీకి ప్రత్యామ్నాయం లేని ఐకాన్‌గా ఎదిగాడు. 18 ఏళ్ల క్రితం ఇదే రోజున, అండర్-19 డ్రాఫ్ట్ ద్వారా కోహ్లీని జట్టులోకి తీసుకున్నాం. అదే నిబద్ధత, అదే విధేయతతో ఈ ప్రయాణం కొనసాగుతోంది" అని పేర్కొంది.

2025లో ఆర్సీబీ తన ఐపీఎల్ టైటిల్ కరవును తీర్చుకోవడంలో కోహ్లీ కీలక పాత్ర పోషించాడు. గత సీజన్‌లో జట్టు తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. 15 ఇన్నింగ్స్‌లలో 144.71 స్ట్రైక్ రేట్‌తో 657 పరుగులు సాధించాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో 191 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకున్న ఆర్సీబీ, 6 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ 35 బంతుల్లో 43 పరుగులు చేసి జట్టు విజయంలో ముఖ్య భూమిక పోషించాడు.

ఇప్పటికే టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్ రోజే అతను పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

## ఆటగాళ్ల భద్రతే ముఖ్యం..

**విండీస్, దక్షిణాఫ్రికా క్రికెటర్ల అంశంపై ఐసీసీ ప్రకటన**




**దుబాయ్:** టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొని ఇరాన్ వార్ వల్ల కొన్ని విదేశీ జట్లు ఇండియాలోనే చిక్కుకున్నాయి. దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ప్లేయర్లు ఇంకా ఇంటికి వెళ్లలేకపోతున్నారు. అయితే ఈ అంశంపై బుధవారం అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక ప్రకటన చేసింది. విండీస్, సఫారీ క్రికెటర్ల ఆవేశాన్ని అర్థం చేసుకున్నట్లు చెప్పింది. ఆ దేశ ఆటగాళ్లకు ఐసీసీ తన సంఘీభావాన్ని ప్రకటించింది. కానీ భద్రతను దృష్టిలో పెట్టుకుని క్రికెటర్లకు ఏర్పాట్లు చేసినట్లు ఐసీసీ పేర్కొన్నది. టీ20 వరల్డ్‌కప్‌లో సూపర్ 8 స్టేజ్ వరకు వెస్టిండీస్ ఆడింది, ఇక సెమీస్ వరకు దక్షిణాఫ్రికా ఆడిన విషయం తెలిసిందే.

కానీ ఇరాన్ సంక్షోభం వల్ల విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో విండీస్, దక్షిణాఫ్రికా క్రికెటర్లు కొందరు ఇండియాలోనే ఉండిపోయారు. అయితే బుధవారం రాత్రి వరకు దక్షిణాఫ్రికా క్రికెటర్లు తమ స్వదేశానికి వెళ్లే ఏర్పాటు చేసినట్లు ఐసీసీ తెలిపింది. మరో 36 గంటల్లో దక్షిణాఫ్రికా క్రికెటర్లు పయనం గురించి ఏర్పాట్లు చేసినట్లు ఐసీసీ పేర్కొన్నది. ఇక విండీస్‌కు చెందిన 9 మంది ఆటగాళ్లు ఇప్పటికే వెళ్లిపోయారు. మరో 16 మంది క్రికెటర్ల ప్రయాణం కోసం కమర్షియల్ ఫ్లయిట్స్‌ను బుక్ చేసినట్లు ఐసీసీ తన ప్రకటనలో పేర్కొన్నది.

వెండీస్ , దక్షిణాఫ్రికా తమ చివరి మ్యాచ్‌లను కోల్‌కతాలో ఆడాయి. అయితే అక్కడ నుంచి ఛార్టర్ ఫ్లయిట్ రద్దు కావడంతో ఐసీసీ కొత్తగా కమర్షియల్ ఫ్లయిట్లను బుక్ చేసింది. సహకరించిన ప్లేయర్లు, మేనేజ్మెంట్, బోర్డులకు ఐసీసీ థ్యాంక్స్ చెప్పింది. కష్ట సమయంలో చాలా ఓపికగా ఉన్నట్లు పేర్కొన్నది. ఆయా క్రికెట్ మేనేజ్మెంట్లతో తమ బృందం నిత్యం టచ్‌లోనే ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో చెప్పింది.

## వరల్డ్ కప్ హీరో సామాన్యుడిలా..

**ఫ్లైట్ టికెట్లు దొరక్క రైల్లో ముంబైకి శివమ్ దూబే!**

**2026 టీ20 ప్రపంచకప్ గెలిచాక రైల్లో ఇంటికి వెళ్లిన శివమ్ దూబే**

**అహ్మదాబాద్ నుంచి ముంబైకి విమాన టికెట్లు దొరక్కపోవడమే కారణం**

**గుర్తుపట్టకుండా ఉండేందుకు మాస్క్, క్యాప్ ధరించి ప్రయాణం**

**టికెట్ చెకర్‌కు దొరక్కుండా తెలివిగా సమాధానమిచ్చిన భార్య**

**భద్రత కోసం ఒక పోలీసు అధికారితో కలిసి రైలెక్కిన దూబే**




**ముంబై:** 2026 టీ20 ప్రపంచకప్ గెలిచి చారిత్రక విజయంలో భాగమైన భారత ఆల్‌రౌండర్ శివమ్ దూబే, తన ఇంటికి వెళ్లేందుకు వినూత్న మార్గాన్ని ఎంచుకున్నాడు. సహచర ఆటగాళ్లు ప్రత్యేక విమానాల్లో తమ ఇళ్లకు పయనమవుతుండగా, దూబే మాత్రం అహ్మదాబాద్ నుంచి ముంబైకి రైలులో ప్రయాణించాడు. ప్రపంచకప్ విజయం తర్వాత అహ్మదాబాద్ నుంచి ముంబైకి విమానాలన్నీ పూర్తిగా నిండిపోవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. స్టార్ క్రికెటర్ అయి ఉండి సాధారణ రైలులో ప్రయాణించడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

ఈ ప్రయాణం గురించి శివమ్ దూబే 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్'తో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "విమాన టికెట్ల కోసం చాలా ప్రయత్నించాం. కానీ, ఏవీ అందుబాటులో లేవు. రోడ్డు మార్గంలో వెళ్లే అవకాశం ఉన్నా, రైలు ప్రయాణం వేగంగా ఉంటుందని భావించి, ఉదయాన్నే రైలు ఎక్కాలని నిర్ణయించుకున్నా" అని ఆయన వివరించాడు. తన భార్య, స్నేహితుడితో కలిసి 3 టైర్ ఏసీ టికెట్లు బుక్ చేసుకున్నాడు.

# ధోనీ ఆడతాడా?.. కీపింగ్ చేస్తాడా?

**సస్పెన్స్‌కు తెరదించిన కాశీ విశ్వనాథన్**

**ఐపీఎల్ 2026లో ధోనీ అన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం**

**ధోనీ పాత్రపై తుది నిర్ణయం టీమ్ మేనేజ్‌మెంట్‌దేనని స్పష్టీకరణ**

**చెన్నైలోనే సీఎస్కే హోమ్ మ్యాచ్‌లన్నీ జరుగుతాయని వెల్లడి**

**ప్రపంచకప్ హీరోలు శాంసన్, దూబేలపై సీఈవో ప్రశంసలు**

**ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 19వ సీజన్**




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ ప్రారంభానికి సమయం దగ్గరపడుతుండటంతో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) అభిమానులకు ఆ జట్టు సీఈవో కాశీ విశ్వనాథన్ ఓ తీపి కబురు అందించారు. టీమిండియా మాజీ కెప్టెన్, సీఎస్కే లెజెండ్ మహేంద్ర సింగ్ ధోనీ ఈ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. దీంతో ధోనీ ఫిట్‌నెస్, లభ్యతపై నెలకొన్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.

ఈ నెల 28 నుంచి ఐపీఎల్ 2026 ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని ఫ్రాంచైజీలు ఇప్పటికే ప్రాక్టీస్ క్యాంపులను మొదలుపెట్టాయి. ఇటీవలే ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో పాల్గొన్న ఆటగాళ్లు త్వరలోనే తమ జట్లతో కలవనున్నారు. ఈ క్రమంలో కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. "నా అంచనా ప్రకారం, అతను (ధోనీ) అన్ని మ్యాచ్‌లలో ఆడతాడు" అని విశ్వాసం వ్యక్తం చేశారు.

అయితే, జట్టులో ధోనీ పాత్ర ఎలా ఉండబోతోందనే ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. "ఆ విషయం నేను చెప్పలేను. అది పూర్తిగా క్రికెటింగ్‌కు సంబంధించిన నిర్ణయం. జట్టులోని క్రికెట్ సిబ్బంది ఆ నిర్ణయం తీసుకుంటారు. కానీ, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కాదు. అతను వికెట్ కీపర్-బ్యాటర్‌గా ఆడతాడా, కేవలం బ్యాట్స్‌మన్‌గా బరిలోకి దిగుతాడా, లేక ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడతాడా అనేది వారే నిర్ణయిస్తారు" అని కాశీ విశ్వనాథన్ వివరించారు. జట్టులో మరో వికెట్ కీపర్-బ్యాటర్ సంజూ శాంసన్ కూడా ఉండటంతో ధోనీ పాత్రపై ఆసక్తి నెలకొంది.

అలాగే, ఐపీఎల్ షెడ్యూల్‌పై మాట్లాడుతూ.. దేశంలో జరగనున్న ఎన్నికల ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని గురువారం షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలిపారు. చెన్నై తమ హోమ్ మ్యాచ్‌లన్నింటినీ సొంత గడ్డపైనే ఆడుతుందని ఆయన ధ్రువీకరించారు. "మేము తమిళనాడులోనే ఆడాల్సి ఉంది. బీసీసీఐ షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్నాం" అని ఆయన అన్నారు.

ఇటీవల టీమిండియా వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్ గెలవడం పట్ల కాశీ విశ్వనాథన్ సంతోషం వ్యక్తం చేశారు. ఆ విజయంలో కీలకపాత్ర పోషించిన సీఎస్కే ఆటగాళ్లు సంజూ శాంసన్, శివమ్ దూబేలను ప్రత్యేకంగా అభినందించారు. "భారత్ ప్రపంచకప్ గెలవడం చాలా ఆనందంగా ఉంది. మా ఆటగాళ్లు ఇద్దరూ అద్భుతంగా రాణించడం మాకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. వారి ఫామ్ ఇక్కడ సీఎస్కేకు కూడా బాగా ఉపయోగపడుతుందనే నమ్మకం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. జట్టు ప్రాక్టీస్ క్యాంప్ సజావుగా సాగుతోందని, ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేవని కాశీ విశ్వనాథన్ తెలిపారు.

## ది ప్యారడైజ్‌లో ఆయా షేర్ సాంగ్ పాపులర్



**టాకీస్:** నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతానికి 'ది పారడైజ్' అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమాను ఒక పూర్తిస్థాయి రా అండ్ రస్టిక్ సినిమాగా రూపొందిస్తున్నారు మేకర్స్. నాని కెరీర్‌లోనే మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ ఊహించని విధంగా ఈ సినిమాలో ఒక రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగా వర్కవుట్ అయింది, ప్రేక్షకులలో అంచనాలు రేకెత్తించింది. ఇక తాజాగా రిలీజ్ అయిన 'ఆయా షేర్' సాంగ్ బాగా ప్రేక్షకులలోకి వెళ్ళింది. ముఖ్యంగా సాంగ్ భిన్నంగా ఉండడంతో, ఈ సాంగ్ వినేందుకు శ్రోతలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సాంగ్ రాసిన లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ మీడియాతో ఈ సాంగ్ విశేషాలు పంచుకున్నారు. అయితే ఈ విశేషాలు పంచుకుంటున్న క్రమంలో ఆయన ఈ సినిమాలో నాని నేపథ్యం గురించి చెప్పుకొచ్చారు. నిజానికి ఈ సినిమాలో నాని ఒక వేశ్యా వాటికలో ఉంటాడని ముందు నుంచి ప్రచారం జరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు నాని తెగ పేరును పొరపాటున కాసర్ల శ్యామ్ సంబోధించారు. ఈ తెగ 'సవారి తెగ' అని కాసర్ల శ్యామ్ చెప్పుకొచ్చారు. ఈ సాంగ్ చేయడం తనకు చాలా అదృష్టమని, 'దసరా' తర్వాత తనకు ఈ సినిమా కూడా అంత పేరు తెచ్చే సినిమా అవుతుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.

## ప్రభాస్‌తో ఎకో డైరెక్టర్ ఫోటో

### కొత్త మూవీ చర్చలంటూ హల్‌చల్



**టాకీస్:** ప్రస్తుతం సోషల్ మీడియాలో రెబల్ స్టార్ ప్రభాస్ మరియు మలయాళ సెన్సేషనల్ డైరెక్టర్ దిన్‌జిత్ అయ్యతాన్ కలిసి ఉన్న ఒక ఫోటో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక భారీ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతుందనే వార్తలకు బలం చేకురుస్తుంది. ఇటీవల 'కిష్కింధ కాండం' మరియు 'ఏకో' వంటి విభిన్నమైన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన దిన్‌జిత్, స్వయంగా ప్రభాస్‌ను కలిసిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని, ముఖ్యంగా ఆయన వడ్డించిన రుచికరమైన 'ప్రాన్స్ బిర్యానీ'ని ప్రశంసిస్తూ దిన్‌జిత్ పెట్టిన ఇన్స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ముఖ్యంగా ఈ సమావేశం వెనుక హోంబలే ఫిల్మ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఉండటం గమనార్హం. గతంలోనే హోంబలే సంస్థ ప్రభాస్‌తో మూడు సినిమాల భారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో 'సలార్ 2' కాకుండా, మిగిలిన రెండు చిత్రాల్లో ఒకటి దిన్‌జిత్ దర్శకత్వంలో ఉండే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ టాక్ నడుస్తుంది. విలక్షణమైన థ్రిల్లర్లను తెరకెక్కించడంలో దిన్‌జిత్ సిద్ధహస్తుడు కావడంతో, ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఒక సరికొత్త తరహా కథను ఆయన సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రభాస్ 'ఫౌజీ', 'స్పిరిట్' మరియు 'కల్కి 2' వంటి భారీ ప్రాజెక్టులతో ఎంతో బిజీగా ఉన్నారు.




## గ్లామర్‌తో గత్తర లేపిన అప్సర రాణి..

**టాకీస్:** సినీ పరిశ్రమలో చాలామంది హీరోయిన్లు ప్రారంభంలో మంచి జోరు చూపించి తర్వాత క్రమంగా సినిమాలకు దూరమవడం సహజమే. కొంతమంది పెళ్లి చేసుకుని ఇండస్ట్రీకి గుడ్‌బై చెబుతుంటే, మరికొందరు అవకాశాలు తగ్గడంతో మెల్లగా తెరపై కనిపించకుండా పోతారు. ఇలాంటి హీరోయిన్లలో ఒకరు అప్సర రాణి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలలో కనిపిస్తున్న ఈ బ్యూటీని చాలా మంది వెంటనే గుర్తుపట్టలేకపోయినా, ఒకప్పుడు ఆమె యువతలో మంచి క్రేజ్ సంపాదించింది. తన అందం, గ్లామర్‌తో కుర్రకారును ఆకట్టుకున్న అప్సర రాణి కొంతకాలం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా నిలిచింది.అప్సర రాణి అసలు పేరు అంకేత మహారాణా. అయితే సినీ రంగంలోకి వచ్చిన తర్వాత ఆమె అప్సర రాణి అనే పేరుతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన సినిమాలతో ఆమెకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. అప్సర రాణి హీరోయిన్‌గా మొదటిగా '4 లెటర్స్' అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు, హిందీ భాషల్లో పలు సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా బోల్డ్ పాత్రల్లో నటించడంలో ఆమె వెనుకాడకపోవడం వల్ల త్వరగా పాపులారిటీ పొందింది. ప్రత్యేకంగా రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన 'డేంజర్' సినిమాలో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆ సినిమాలో తన గ్లామర్‌తో పాటు నటనతో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా అప్సర రాణి చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తరచూ తన ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంటుంది. ఆమె పోస్ట్ చేసే గ్లామర్ ఫోటోలు సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతుంటాయి. అయితే ఒకప్పుడు వరుస అవకాశాలు అందుకున్న ఈ బ్యూటీకి ప్రస్తుతం పెద్దగా సినిమా ఆఫర్లు రావడం లేదని తెలుస్తోంది.

**టాకీస్:** బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.

## ఏక్ దిన్ ట్రైలర్ విడుదల

### జునైద్ ఖాన్‌తో సాయిపల్లవి జోడీ



## సుడిగాలి సుధీర్..మూవీ గోట్

**టాకీస్:** ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మార్చి 26న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. త్వరలోనే ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ.. ప్రస్తుతం గోట్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలువబోతుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుందని. తప్పకుండా ఈ చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత అన్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి,



సర్వధమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, బ్రహ్మాజీ, పృథ్వీ, ఆడుకాలం నరేష్, రాజేంద్రన్, ఆనంద్ రామరాజ్, చమ్మక్ చంద్ర, పమ్మి సాయి, నవీన్ నేని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, నేపథ్య సంగీతం: మణిశర్మ, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఆడిషనల్ డీఓపీ: సన్నీ కూరపాటి, ఎడిటర్: విజయ్ ముక్తవరపు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, , కో ప్రొడ్యూసర్: సమైరా రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, దర్శకత్వం: వేదవ్యాస్, నిర్మాత: చంద్రశేఖర్ మొగుళ్ళ.

## త్రిష, విజయ్‌లది వ్యక్తిగత వ్యవహారం

### నటి ఖుష్బూ కామెంట్

**టాకీస్:** తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రీ కళగం అధినేత విజయ్ మరియు హీరోయిన్ త్రిషల వ్యక్తిగత జీవితంపై నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిష కలిసి ఒకే కారులో రావడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారనే వార్తల మధ్య వీరిద్దరూ కలిసి కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వివాదంపై ఖుష్బూ స్పందిస్తూ.. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని పేర్కొంది. విజయ్, త్రిషల వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉంటుందో తనకు అర్థం కావడం లేదని.. అది వారి పర్సనల్ లైఫ్ అని, దానిని గౌరవించాలని సూచించింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదం ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. ప్రజలు చాలా తెలివైన వారు. ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు అని తెలిపింది. నటులైనా, రాజకీయ నాయకులైనా



వారు కూడా మనలాగే సాధారణ మనుషులని, వారి ప్రైవసీని దెబ్బతీయడం సరికాదని ఈ సందర్భంగా ఖుష్బూ చెప్పకోచ్చింది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341